www.ninadam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 29- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 222 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైసీపీ..



మంత్రి నిమ్మల రామానాయుడు

2వ పేజిలో..

## చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం

మంత్రి నారాయణ వెల్లడి

2లో.



## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

2

# వైసీపీకి షాక్..





- 'కార్పొరేషన్' ఎన్నికల్లో మారిన సమీకరణాలు
- కూటమి ఖాతాలో పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు
- 'గ్రేటర్ విశాఖ' మేయర్‌గా పీలా ఏకగ్రీవం
- గుంటూరు.. కుప్పం, తుని మున్సిపాలిటీల్లో టీడీపీ విజయం
- బొబ్బిలి మున్సిపాలిటీపైనా అవిశ్వాసం..
- నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్
- బొబ్బిలి 'పురపాలక సంఘం' పైనా కన్నేసిన తెలుగుదేశం పార్టీ..!
- విశాఖలో ఎన్నికను బహిష్కరించిన వైసీపీ

**విశాఖపట్టణం, (నినాదం) ఏప్రిల్ 28 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ షాక్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలోని పెద్దదైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మొదలు..పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. కూటమి ఖాతాలో పడిపోతున్నాయి. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ మేయర్‌గా టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు పేరును జనసేన ప్రతిపాదించగా.. బీజేపీ బలపరిచింది.. పీలా అభ్యర్థిత్వాన్ని ముక్తకంఠంతో ఆమోదించింది కౌన్సిల్.. ఇక, మేయర్ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.. నూతన మేయర్ పీలా శ్రీనివాసరావుతో ప్రమాణం చేయించారు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్.. దీంతో, ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీపై జెండా ఎగరేయాలన్న టీడీపీ కల ఎట్టకేలకు నెరవేరింది. ఏడాది కాలపరిమితి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించారు.. మేయర్ అభ్యర్థిగా ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ పేరును టీడీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ బీఫాంను పీలాకు అందజేశారు నగర పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ. ఈ రోజు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది.. 98 వార్డులతో వున్న మహా విశాఖ నగర పాలక పీఠం దక్కించుకోవడం రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తాయి. 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి వున్న స్టీల్ సిటీపై పట్టు సాధించాలంటే మేయర్ పీఠం కీలకం. తెలుగుదేశం పార్టీకి

మిగతా 2వ పేజిలో..

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

కాశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా..

మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ



**శ్రీనగర్, (నినాదం) ఏప్రిల్ 28 :** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లును సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం

మిగతా 2వ పేజిలో..

## గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

పోర్టు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు

మార్చి 2026 నాటికి పూర్తి చేసేలా లక్ష్యం

పోర్టు పనులు పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

2లో





## ఐటీ గురించి మాట్లాడితే.. ఆశ్చర్య పోయారు!

ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయి

విట్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం

2

## మరికొన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీ

డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి, (నినాదం) ఏప్రిల్ 28 :** ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీచేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల (డీసీఎంఎస్) ఛైర్మన్లను నియమిస్తూ

మిగతా 2లో..

## భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు..

డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం

పహల్గామ్ దాడిపై బీబీసీ వార్తపై కూడా ఖండన

2

## ఉద్రిక్తతల నివారణకు దౌత్యమే శరణ్యం

2

## తిరుమలలో చెప్పల తిప్పలకు చెక్



ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పులు భద్రం

టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి

**తిరుమల, (నినాదం) ఏప్రిల్ 28 :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావు..



సీఎం రేవంత్‌ను కలిసిన కొత్త సీఎస్

హెచ్‌ఆర్‌డీ వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

**హైదరాబాద్, (నినాదం) ఏప్రిల్ 28 :** తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు

మిగతా 2వ పేజిలో..

## గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్



**హైదరాబాద్, (నినాదం) ఏప్రిల్ 28 :** గ్రూప్-1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో గ్రూప్ 1న నియామకాలు సందిగ్ధంలో పడ్డాయి. గ్రూప్1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 19మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. రెండు సెంటర్లలో పరీక్షలు రాసిన వారే ఎక్కువగా ఎంపిక కావడంపై 20మంది అభ్యర్థులు హైకోర్టులో

మిగతా 2వ పేజిలో..

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్..

ఎక్కడా కానరాని మహిళలు

కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

2

## రేవంత్‌కు కేసీఆర్ అండదండలు

ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి విమర్శలు

2

## మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్..

రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీం కోర్టు



2

## నేను సీఎం అయిన రెండోరోజే...

# కేసీఆర్ గుండెపగిలింది

అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం

బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే

నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి

జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు



**హైదరాబాద్, (నినాదం) ఏప్రిల్ 28 :** తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్

మిగతా 2వ పేజిలో..

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న

# ఉగ్రవాదుల వేట



నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు

దొరికినట్లే దొరికి తప్పించుకున్న ఉగ్రవాదులు

ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు ఖాళీచేస్తున్న పాక్

**శ్రీనగర్, (నినాదం) ఏప్రిల్ 28 :** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్ర మే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత

మిగతా 2వ పేజిలో..

## తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఘటనా స్థలంలో ఐదుగురు దుర్మరణం



**తిరుపతి, (నినాదం) ఏప్రిల్ 28 :** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై

మిగతా 2వ పేజిలో..

## సీఎం రేవంత్ భయానికే.. అసెంబ్లీకి కేసీఆర్ డుమ్మా!

కాంగ్రెస్‌ను పొగిడి.. ఇప్పుడు విమర్శలా

మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

2లో

# వైసీపీకి షాక్..

మొదటి నుంచి విశాఖ కంచుకోటే అయినప్పటికీ స్థానిక సంస్థలపై ఆజిమాయిషీ చేసే ఛాన్స్ లభించలేదు. 2011లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 వార్డులు గెలుచుకుని మేయర్ పీఠం దక్కించుకుంది. నలుగురు ఎమ్మెల్యేల బలం వుండి కూడా టీడీపీ 28 స్థానాలకు పరిమితం అయింది. ఇక, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లోకల్ బాడీస్ నాయకత్వం మార్పు అనివార్యం అయింది. ఆ జాబితాలో జీవీఎంసీ చేరగా అనూహ్యమైన రాజకీయ పరిణామాలు, క్యాంప్ రాజకీయాలు జరిగాయి. వైఎస్సార్సీపీ, కూటమి పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మ్యాజిక్ ఫిగర్ 74 కోసం ఆఖరి నిముషం వరకు ఉగిసలాట కొనసాగడంతో ఫలితం తీవ్ర ఉత్కంఠకు గురిచేసింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె, 6వ వార్డు కార్పోరేటర్ లక్ష్మీ ప్రియాంక ఓటుతో కూటమి గట్టెక్కింది. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగేళ్ల గ్రేటర్ విశాఖ మేయర్‌గా పనిచేసిన గొలగాని హరివెంకటకుమారి పదవిని కోల్పోయారు. ఇక, డిప్యూటీ-మేయర్ జియ్యాన్ని శ్రీధర్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ సక్సెస్ చేసింది కూటమి. దీంతో మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందుగా మేయర్ ఎలక్షన్ జరుగుతుంది. మొదటి నుంచి ప్రచారంలో వున్న పీలాశ్రీనివాస్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఉత్త రాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి దగ్గరకు పీలాను తీసుకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం లభింపజేసుకున్నారు. ఈ రోజు పీలా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకున్నారు.

### గుంటూరు మేయర్‌గా కోవెలమూడి ప్రమాణం

**గుంటూరు, ఏప్రిల్ 28 :** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా మేయర్ ఎన్నికల బరిలోకి దిగిన కోవెలమూడి రవీంద్ర 34 ఓట్లతో గెలుపొందరు. కోవెలమూడి రవీంద్రకు అనుకూలంగా 34 ఓట్లు రాగా వైసీపీ తరపున పోటీకి దిగిన అచ్చాల వెంకట రెడ్డికి 27 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో గుంటూరు మేయర్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో మేయర్‌గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు. మేయర్ ఎన్నిక సందర్భంగా కార్పొరేషన్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిల్‌లో మొత్తం 63 మందిలో 32 ఓట్లు సాధిస్తే మేయర్ పీఠం దక్కించుకోవచ్చు. కానీ, కూటమి అభ్యర్థిగా 34 ఓట్లు వచ్చాయి. దీంతో టీడీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత కోవెలమూడి రవీంద్రతో మేయర్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. గుంటూరు మేయర్ ఎన్నికపై కృష్ణా- గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక సమావేశం ద్వారా జీఎంసీ కొత్త మేయర్‌గా టీడీపీకి చెందిన కోవెలమూడి రవీంద్ర ఎన్నికవడం సంతోషంగా ఉంది అన్నారు. టీడీపీలో మొదటినుంచి కష్టపడిన వ్యక్తి కోవెలమూడి. అలాంటి వ్యక్తి మేయర్ అవకాశం పార్టీ ఇవ్వడం అందరికీ ఆనందంగా ఉందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు అందరూ కలిసికట్టుగా పనిచేశారని అభినందించారు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మరోవైపు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర గెలవడం ఆనందంగా ఉందన్నారు. గత ఇరవై ఏళ్లుగా కోవెలమూడి పార్టీ కోసం కష్టపడ్డారని అందుకే పదవి లభించిందన్నారు. ఈ విజయంతో పాటు అభివృద్ధిలో ముందుకువెళ్లాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగానే ఈ మార్పు. ఎమ్మెల్యేలు, ఎంపీ, కార్పొరేటర్లు అందరం కలిసి గుంటూరు అభివృద్ధికి కలిసిమెలిసి పనిచేస్తామని వెల్లడించారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

### చైర్‌పర్సన్‌గా నార్ల భువన సుందరి ఎన్నిక

**కాకినాడ, ఏప్రిల్ 28 :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలోని పెద్దదైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మొదలు..పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. కూటమి ఖాతాలో పడిపోతున్నాయి. ఇప్పుడు కాకినాడ జిల్లా తుని మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. ఎన్నికల అధికారి సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది.. ఎన్నికకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిన 17 మంది హాజరు అయ్యారు.. వైసీపీలో ఉన్న 11 మంది కౌన్సిలర్లు ఎన్నికకు దూరంగా ఉన్నారు. దీంతో, చైర్‌పర్సన్ గా నార్ల భువన సుందరిని, వైస్ చైర్మన్ గా ఆచంట సురేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సభ్యులు. ఎన్నిక అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు.. ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో బాధ్యతలు చేపట్టిన చైర్మన్ భువన సుందరి, వైస్ చైర్మన్ ఆచంట సురేష్. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి కౌన్సిలర్లు టీడీపీలో చేరారని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి లక్ష్యం అని.. చైర్మన్ ఆధ్వర్యంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి అభివృద్ధి దిశగా కృషి చేస్తామని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు.

### టీడీపీ వశమైన కుప్పం మున్సిపాలిటీ

#### మున్సిపల్ చైర్మన్‌గా సెల్వరాజు ఎన్నిక

**చిత్తూరు, ఏప్రిల్ 28 :** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ షాక్ ఇచ్చింది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినిథ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గం పరిధిలో ఉన్న కుప్పం మున్సిపాలిటీని టీడీపీ తన ఖాతాలో వేసుకుంది. చివరి నిమిషంలో చోటు చేసుకున్న అనూహ్య పరిణామాలతో టీడీపీ ఖాతాలోకి కుప్పం మున్సిపల్ చైర్మన్ పీఠం చేరిపోయింది.. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక చివరి నిమిషంలో.. వైసీపీ నుండి టీడీపీ గూటికి చేరుకున్నారు నలుగురు కౌన్సిలర్లు.. దీంతో టీడీపీకి మద్దతు తెలిపిన సభ్యుల సంఖ్య 15 మందికి చేరింది.. 6 వార్డు నుంచి ప్రానిథ్యం వహిస్తోన్న వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.. కుప్పం మున్సిపాలిటీ తమ ఖాతాలో పడడంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.. కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ చివరి నిమిషంలో వైసీపీకి షాక్ ఇచ్చారు కౌన్సిలర్లు.. వైసీపీ నుండి టీడీపీలో చేరారు నలుగురు కౌన్సిలర్లు.. టీడీపీకి 14 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపగా.. వైసీపీ నుండి ఎనిమిది మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు అయ్యారు.. మొత్తం 14 కౌన్సిలర్లు, ఎమ్మెల్సీ ఓటు కలసి 15 ఓట్లతో కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో విజయం సాధించింది టీడీపీ.. 5వ వార్డుకు చెందిన వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.. దీంతో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.

## బొబ్బిలి మున్సిపాలిటీపైనా అవిశ్వాసం

### నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్

**బొబ్బిలి, ఏప్రిల్ 28 :** వరుసగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను కైవస చేసుకుంటున్న కూటమి నేతలతు విజయనగరం జిల్లా బొబ్బిలి పురపాలక సంఘం పైనా కన్నేశారు. తాజాగా చైర్మన్ సాయి వెంకట మురళీకృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం ఖరారైంది. మంగళవారం ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సమాచారం అందించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. బొబ్బిలి కౌన్సిల్‌కు మొత్తం 31 మంది సభ్యులు ఎన్నిక కాగా.. ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం కొనసాగుతున్న 30 మంది సభ్యుల్లో 10 మంది తెదేపా, మిగిలిన 20 మంది వైకాపా కౌన్సిలర్లు ఉన్నారు. వైకాపా కౌన్సిలర్లలో 10 మంది ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత చైర్మన్ మురళీ కృష్ణారావుపై వ్యతిరేకంగా వీక్షంతో ఓటింగ్‌కు సిద్ధమయ్యారు. వైకాపా అసమ్మతి వర్గం మద్దతుతో కూటమి సంఖ్యా బలం 20కి చేరింది. దీంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. ఈ నెల 2న జిల్లా కలెక్టర్ అంబేడ్కర్‌కు అవిశ్వాస తీర్మాన నోటీ-సును అందజేశారు. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక శిబిరాల నుంచి వైకాపా, కూటమి కౌన్సిలర్లు పురపాలక కార్యాలయానికి రానున్నారు.

## ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు



**అమరావతి, ఏప్రిల్ 28 :** తాను ఐటీ గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రత్యేక ఐటీ ఉద్యోగాలకు కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యోగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారతదేశం ఏమీ చేయలేవు' అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోదీని సీఎం స్వయంగా ఆహ్వానించారు. సభకు ప్రధాని మోదీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో పై అవుతుంది.. 4:05 నుండి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తారు.. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ బయల్దేరి వెళ్తారు. అయితే? మోదీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు... అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోదీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతిరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్‌ముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు.. 'ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు. పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయి. పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు.

### ఉద్రిక్తతల నివారణకు దౌత్యమే శరణ్యం

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 28 :** పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. భారత్ ఎలాంటి తీవ్ర చర్యలు తీసుకుంటుందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. ప్రపంచదేశాలు సైతం పాక్‌ను దుమ్మెత్తి పోస్తున్నాయి. ఈ క్రమంలో ఈ పరిస్థితులను దౌత్య మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను వినియోగించుకోవాలని తన సోదరుడు, ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌కు సూచించినట్లు వార్తలు వచ్చాయి. నవాజ్ నివాసంలో వీరి మధ్య సమావేశం జరిగింది పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ భిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్న సంగతి తెలిసిందే. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన సంగతి తెలిసిందే.

### భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 :** భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు సోమవారం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22వ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్స్, జిఎన్ఎన్, ఉజెయిన్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు.

## రేవంత్‌కు కేసీఆర్ అండదండలు

**హైదరాబాద్, ఏప్రిల్ 28 :** రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటేనని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేకపోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణకు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్‌లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటున్నారు. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పిపోతల పథకం అని మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

**హైదరాబాద్, ఏప్రిల్ 28 :** బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ – బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది. కంటైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు.

## సీఎస్‌గా రామకృష్ణారావు నియామకం

ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది.

## గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్

రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు అర్హత సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరపాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించింది. వారికి నియామక పత్రాలను మాత్రం తుది తీర్పు తర్వాత అందించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీ-జీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల

**ఏలూరు,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ):** ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లుఅడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

## చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం

**విజయవాడ, ఏప్రిల్ 28 :** చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ- బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు.

## గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు



**మచిలీపట్నం, ఏప్రిల్ 28 :** గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్ట్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల పురోగతిపై మేము ప్రతి నెలా సమీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్‌ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు.

## మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్టు- సుప్రీంకోర్టు పేర్కొంది.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. మరోవైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సీఐడీ.. దీంతో, సీఐడీ దాఖలు చేసిన కౌంటర్‌ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్ రెడ్డి తరపు న్యాయవాది.. ఇక, లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ .. మిథున్ రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక్ సింఘ్వీ.. ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే.. మద్యం స్కామ్ కేసులో మిథున్ రెడ్డిని 8 గంటల పాటు- విచారించారు సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు.. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డి పాత్ర, అదాన్ డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై మిథున్ రెడ్డిని ప్రశ్నించినట్లు- సమాచారం.. అయితే, ఇదంతా ఓ కట్టు-కథ, గతంలో కూడా అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్ రెడ్డి.. గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు, ఏ ఒక్క ఆరోపణ కూడా ఇప్పటి వరకు ప్రూవ్ కాలేదన్నారు. తమ సొంత భూమిని అటవీభూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే.. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక, బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేమీ మాట్లాడలేనని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

## తిరుమలలో చెప్పుల తిప్పలకు చెక్

తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం. దీంతో.. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్‌లో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్‌లో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు. చెప్పులను ఆర్ఎఫ్ఐడి ఉన్న బ్యాగ్ లో వేసి ర్యాక్ నెంబర్ ఆధారంగా స్కాన్ చేసి భద్రపరుస్తారు. భక్తులు దర్శనం అయ్యాక తిరిగి వచ్చి స్లిప్ చూపిస్తే స్కాన్ చేసి కౌంటర్‌లో, ఏ వరుసలో ఏ ర్యాక్‌లో ఆనంబర్ గల చెప్పులు ఉన్నాయో ఈజీగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు సిబ్బంది. అటు భక్తులను, ఇటు టీటీడీ సిబ్బంది నుంచి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 98 శాతం మంది భక్తులు తమ చెప్పులను తిరిగి తీసుకువెళుతున్నామని చెప్పారు. దీంతో నూతన విధానం విజయవంతంగా అమలవుతోందని, మరో నాలుగు ప్రాంతాలలో ఇదే తరహాలో చెప్పుల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలిపారు.

## మరికొన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీ

ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ (టీడీపీ), విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతారావు (జనసేన) నియమితులయ్యారు. డీసీసీబీ ఛైర్మన్లుగా నియమితులు అయిన వారిలో విజయనగరం – కిమిడి నాగార్జున (టీడీపీ), గుంటూరు – మాకినేని మల్లికార్జునరావు (టీడీపీ),కృష్ణా – నెట్టెం రఘురామ్ (టీడీపీ), నెల్లూరు –ధనుంజయరెడ్డి (టీడీపీ), చిత్తూరు – అమాస రాజశేఖర్‌రెడ్డి (టీడీపీ), అనంతపురం – కేశవరెడ్డి (టీడీపీ), కర్నూలు – డి.విష్ణువర్ధన్‌రెడ్డి (టీడీపీ), కడప – బి.సూర్యనారాయణ రెడ్డి (టీడీపీ) ఉన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్లుగా శ్రీకాకుళం – అవినాష్ చౌదరి (టీడీపీ), విశాఖ – కొట్ని బాలాజీ (టీడీపీ), విజయనగరం – గొంప కృష్ణ (టీడీపీ), గుంటూరు – వడ్రాణం హరిబాబు (టీడీపీ), కృష్ణా – బండి రామకృష్ణ (జనసేన), నెల్లూరు – గోనుగోడు నాగేశ్వరరావు (టీడీపీ), చిత్తూరు – సుబ్రమణ్యం నాయుడు (టీడీపీ), అనంతపురం – నెట్టెం వెంకటేశ్వర్లు (టీడీపీ), కర్నూలు – జి.నాగేశ్వరయాదవ్ (టీడీపీ)కడప – యర్రగుండ్ల. జయప్రకాశ్ (టీడీపీ) ఉన్నారు.

## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జరిగిన 'పద్మ' అవార్డుల వేడుకలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఆయనకు పురస్కారం అందజేశారు. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను 'పద్మ' పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## నేను సీఎం అయిన రెండోరోజే... కేసీఆర్ గుండెపగిలింది

ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

### సీఎం రేవంత్ భయానికే.. అసెంబ్లీకి కేసీఆర్ డుమ్మా!

**సంగారెడ్డి, ఏప్రిల్ 28 :** గాంధీ కుటుంబంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భయానికే కేసీఆర్ అసెంబ్లీకి పోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్‌ను కడిగేస్తాడు అని భయం పట్టుకుందన్నారు. అది తప్పించు కోవడానికి అసెంబ్లీకి పోవడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**Protium**
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**బహిరంగ ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయల సేవల నోటీసు

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ మరియు అంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. అనంతరం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున ఎన్‌బిఎఫ్‌సి డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు తదుపరి వడ్డీ ప్రకారం క్రింద తెలిపిన మొత్తముపై అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా కూడా సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

| రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది | దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్ఆర్) |
|---|---|---|
| రుణ ఖాతా నెం. GS005LAP1211986, 1. (రుణగ్రహీత) ఎ) శ్రీ వెంకటేశ్వర హాస్టల్ దాని ప్రొప్రైటర్ బాణాల ప్రవీణ్ తండ్రి బాణాల లచ్చయ్య (సహ-రుణగ్రహీత), బి) బాణాల ప్రవీణ్ తండ్రి బాణాల లచ్చయ్య, సి) శ్రీలావణ్య బాణాల భర్త బాణాల ప్రవీణ్, 2. చిరునామా : 11-8-17/1, ప్లాట్ నెం.37, సాయికృష్ణ నగర్ కాలనీ, యూకో బ్యాంక్ ప్రక్కన, సరూర్‌నగర్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ- 500035. మరియు 11-15-79/2, రోడ్ నెం.3, డాక్టర్స్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ- 500035. మరియు 3-10-87/2, రాజీవ్‌నగర్, మైసమ్మ టెంపుల్, వార్డు నెం.19, సూర్యాపేట్, నల్గొండ, ఆంధ్రప్రదేశ్- 508213. | 15 ఏప్రిల్, 2025<br>ఎన్‌పిఎ తేది: 05.04.2025 | తేది: 11 ఏప్రిల్, 2025 నాటికి రూ.81,85,316.01 (రూపాయలు ఎనభై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల పదహారు మరియు పైసలు ఒకటి మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తుల/ తనఖా ఆస్తుల వివరణ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3306/2022, తేది : 20.06.2022 ప్రకారం ఎస్ఆర్ఓ సరూర్‌నగర్)** జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, సరూర్‌నగర్ గ్రామం, డాక్టర్స్ కాలనీలో గల ఆర్‌సిసి రూఫ్ 2వ అంతస్తుతో 737.11 చ.అ.లు మరియు మొదటి అంతస్తులో 737.11 చ.అ.లు స్టిల్ట్ ఫ్లోర్‌లో పార్కింగ్ కొరకు 737.11 చ.అ.లు ఫ్లింత్ ఏరియా కలిగిన స్టిల్+2 అంతస్తులతో కూడిన సర్వే నెం.9/1 (పాత), 9/6(కొత్త) భాగములో 136 చ.గ.ల భూమి విస్తీర్ణం, ప్లాట్ నెం.191 (పడమటి భాగము) (పిటిఐఎన్ నెం.1051127345, ఇం.నెం.11-15-44/215 గల నివాస భవనము స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : 30' వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం.191 (తూర్పు భాగము), పడమర : ప్లాట్ నెం.193.

పైన తెలిపిన రుణగ్రహీతలు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీస్‌లో మరింత స్పష్టముగా తెలిపినట్లు రావాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + ధరలు, చార్జీలు, వ్యయములు మొ॥గు వాటితో చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి (లు)లను పరిమితి లేకుండా స్వాధీనం చేసుకొని స్వేచ్ఛ కలిగియుండి మరియు మీ సొంత బాధ్యత మరియు పర్యావసనములతో, రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు హక్కు కలిగివున్నారు.
SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్‌వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు.
సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం అమ్మకము లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌కు (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తులను ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.
తేది: 29.04.2025. ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ. ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, (అధీకృత అధికారి)

**Protium**
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**బహిరంగ ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయల సేవల నోటీసు

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ మరియు అంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. అనంతరం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున ఎన్‌బిఎఫ్‌సి డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ క్రింద తెలిపిన మొత్తముపై అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా కూడా సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

| రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది | దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్ఆర్) |
|---|---|---|
| రుణ ఖాతా నెం. GS035LAP2103225, 1. (రుణగ్రహీత) ఎ) డిఎస్ఆర్ ఎలక్ట్రికల్స్ దాని ప్రొప్రైటర్ శ్రీనివాస్ దేవ తండ్రి దేవ సమ్మయ్య (సహ-రుణగ్రహీత), బి) శ్రీనివాస్ దేవ తండ్రి దేవ సమ్మయ్య, సి) శ్రీదేవి దేవ కేరాఫ్ దేవ శ్రీనివాస్, 2. చిరునామా : 8-4-66, కృష్ణ కాలనీ, వరంగల్, తెలంగాణ- 506002. మరియు 11-23-1491, ఫ్లాట్ నెం.301, ఓం సాయి ఎన్‌క్లేవ్, మహారాజ ఫంక్షన్ హాల్ ఎదురుగా, వరంగల్, తెలంగాణ- 506002. | 15 ఏప్రిల్, 2025<br>ఎన్‌పిఎ తేది: 10.04.2025 | తేది: 11 ఏప్రిల్, 2025 నాటికి రూ.1,02,75,371.28 (రూపాయలు ఒక కోటి రెండు లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తుల/ తనఖా ఆస్తుల వివరణ** రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం.3142/2021, తేది : 07.03.2021 యొక్క ఎస్‌సిహెచ్-హెచ్ ప్రకారం ఎస్ఆర్ఓ వరంగల్ ఫోర్ట్ వద్ద ములుగు మండలం మరియు జిల్లా వద్ద గల సర్వే నెం.1197లో 363.03 చ.గ.ల విస్తీర్ణం నెం.9-341 గల జిపి ఇంటిలో ఇల్లు మరియు ఖాళీ స్థలం యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : రోడ్, దక్షిణం : లక్ష్మన్ ఖాళీ స్థలం, తూర్పు: రోడ్, పడమర : కాదారి బుచ్చయ్య ఇల్లు.

పైన తెలిపిన రుణగ్రహీతలు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీస్‌లో మరింత స్పష్టముగా తెలిపినట్లు రావాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + ధరలు, చార్జీలు, వ్యయములు మొ॥గు వాటితో చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి (లు)లను పరిమితి లేకుండా స్వాధీనం చేసుకొని స్వేచ్ఛ కలిగియుండి మరియు మీ సొంత బాధ్యత మరియు పర్యావసనములతో, రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు హక్కు కలిగివున్నారు.
SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్‌వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు.
సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం అమ్మకము లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌కు (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తులను ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.
తేది: 29.04.2025, ప్రదేశం: వరంగల్, తెలంగాణ, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, (అధీకృత అధికారి)

**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**


అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | మమత రెడ్డిపల్లి, శేఖర్ రెడ్డిపల్లి & మల్లేష్ తొట్ల/ NLAP0111009227/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్: 508254, జిల్లా నల్గొండ, పి.ఓ తొండల్వాయి బిఓ, నార్కెట్‌పల్లె, నార్కెట్‌పల్లె మండలం, తొండల్వాయి గ్రామం వద్ద ఇ.నెం. 3-176/23 గల యావదాస్తి. | 23-05-2024 & Rs.3,50,045/- | 26-04-2025 |

తేది: 29 ఏప్రిల్- 2025 / ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# నిరుపేదల జీవితాలను మారుస్తున్న హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ

• పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్) :** నిరుపేదలకు సేవ చేయాలనే గుణం కొందరిలోనే ఉంటుందని, ఆ కోవకు చెందినదే 'హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ' అని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ చదువుకోలేక పోతున్న ఓ పేద విద్యార్థినికి ఈ సంస్థ అండగా నిలిచిందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 92లో చిరు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్న కరుణాకర్ కుమార్తె ఉషారాణికి మల్లారెడ్డి కాలేజ్ లో ఎం.బి.ఎ సీట్ వచ్చింది కానీ తల్లితండ్రులు కాలేజ్ బస్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని స్థానిక నాయకులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారికి సమస్యను వివరించి తగిన సాయం చేయాలని కోరగా, హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారు విద్యార్థినికి కాలేజ్ బస్ ఫిజు నిమిత్తం నలభై వేల రూపాయల చెక్ ను సోమవారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద విద్యార్థిని చదువుకు ఇబ్బంది రాకుండా ఆర్థిక సహాయం చేసిన హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నానని అన్నారు. మానవతా దృక్పథంతో హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారు స్పందించి ఆ విద్యార్థిని చదువుకు ఎటువంటి ఆటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతో కాలేజ్ బస్ ఫిజు చెల్లించారని తెలిపారు. పై చదువలకు ఆటంకం కల్గకుండా, ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషి చేస్తానని విద్యార్థికి చెప్పడం జరిగినది. మంచిగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు సంపాందించి, ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు. మంచి భవిష్యత్తును ఏర్పరచుకొని ఉన్నంతలో స్థిరపడి మరొకరికి సాయం అందించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ విద్యార్థి ఉషారాణిని ఆశీర్వదించడం జరిగినది. విద్యార్థి, కుటుంబ సభ్యులు కళాశాల బస్సు ఫీజు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారికి, ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, వాలి నాగేశ్వరరావు, మోజెస్, తిరుపతి, హెూప్ ఆఫ్ హాంగర్ సభ్యులు వెంకటేశ్వరావు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సభను అడ్డుకునేందుకు..
# అడుగడుగునా కుట్రలు



• ఆర్టీవో అధికారులు ఇబ్బంది పెట్టారు..
• పోలీసులు ట్రాఫిక్ సమస్యను సృష్టించారు..
• మంత్రులు సిగ్గులేకుండా మాట్లాడుతుండ్రు..
• ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు..
• మాజీ చీఫ్ విప్ దాస్యం..

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజల 60ఏళ్ల కలను కేసీఆర్ సాకారం చేశారని, కొత్త రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో.. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ.. లక్షలాదిగా వచ్చిన ప్రజలు, సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 25 ఏళ్ల బీఆర్ ఎస్ పార్టీ.. కేసీఆర్ మాకు భాగాలుగా చూడవచ్చని చెప్పారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ అంతా తిరిగి.. సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు, 10 ఏండ్ల పాలనలో తెలంగాణ ను అన్ని రంగాల్లో దేశాన్ని అభ్యున్నతి నిలిపేందుకు కృషి చేశారని చెప్పారు. ప్రస్తుతం 16 నెలల్లో ప్రజల తరపున ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ కు ప్రజల కష్టసుఖాలు తెలిసిన కాబట్టే.. మేనిఫెస్టోలో లేని పథకాలను సైతం తీసుకొచ్చారని పేర్కొన్నారు. సభకు ప్రజలు సైకిల్ పై ఎడ్ల బండ్ల పై పాదయాత్ర గా, ఆటోలలో వచ్చి విజయవంతం చేశారు.

**100ఏళ్ల భవిష్యత్..**
బీఆర్ఎస్ పార్టీ 25ఏళ్ల పూర్తి చేసుకుందని, ఇంకా పార్టీకి వందేళ్ల భవిష్యత్ ఉందని దాస్యం వినయ భాస్కర్ అన్నారు. హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా రజతోత్సవ సభ నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఎల్కతుర్తి రైతులు సభ కు సహకరించి 1200 ఎకరాలు ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని తీరులో బీఆర్ఎస్ సభను నిర్వహించిందని పేర్కొన్నారు.

**సభ విఫలం చేసేందుకు కుట్రలు చేశారు**
**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**
రజతోత్సవ సభను విఫలం చేసేందుకు రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేసిందని, ముందే వారి కుటిల బుద్ధిని పసిగట్టి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనల మేరకు ముందుకుసాగామని, సభను భారీ సక్సెస్ చేసుకున్నామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సభ రోజున వాతావరణం సైతం సహకరించిందని, సభపై దేవుడి ఆశీస్సులు సైతం ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నడూ సరిగా విధులు నిర్వర్తించని ఆర్టీవో అధికారులు సభ రోజు రోడ్లపై డ్యూటీలు చేశారని, సభకు వచ్చే వాహనాలను తనిఖీలు చేశారన్నారు. స్కూల్ బస్సులకు ఫైన్లు వేయటం... వరంగల్ స్కూల్ యజమానులు స్వచ్ఛందంగా బస్సులు ఇస్తే వారిని ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క స్కూల్ యజమాని బస్సు ఇవ్వకుండా చేశారంటే ఎంత ఇబ్బంది పెట్టారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో మీ పరిస్థితి ఏంటో తెలుసుకోవాలన్నారు. తాము కుట్ర చేస్తే అంత జనాభా వస్తారా అని ఒక మంత్రి అంటే.. జనాలు రాలేదు అని మరొకరు అన్నారని, వారిలో వారికే పొంతన లేదని దుయ్యబట్టారు.

**పోలీసులు పని చేయలే..**
**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**
రాజకీయ పార్టీ సభ పెట్టుకుంటే ఎన్నడూ లేని విధంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు తమతో యూజర్ ఛార్జీలు కట్టించుకున్నారని, ఇలాంటి ఘటన ఎప్పుడూ, ఎన్నడూ లేదని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. 2వేల మంది కోసం డబ్బులు కట్టించుకొని 2వందల మంది పోలీసులను కూడా కేటాయించలేదన్నారు. ప్రభుత్వం తాము పర్మిషన్ కోసం అప్లై చేసి 10 రోజులు గడిచినా పర్మిషన్ రాలేదని, పర్మిషన్ ఇవ్వకుంటే కోర్టు ద్వారా పర్మిషన్ తెచ్చుకున్నామని చెప్పారు. తాము బారికేడ్ లు పెట్టమని చెప్పిన దగ్గర కాకుండా వారు ఎక్కడెక్కడో పెట్టి తమను ఇబ్బందులకు గురి చేశారన్నారు. సాధారణంగా ఆర్టీవో అధికారులు ఆదివారం డ్యూటీ చేయరని, కానీ ఆదివారం అయినా రోడ్డు పైకి వచ్చి డ్యూటీ చేశారని ఆరోపించారు. వరంగల్ లో భూపాలపల్లి లో ఎన్నడూ లేని విధంగా జాబ్ మేళాలు పెట్టారని, తేదీ మార్చి మరి నిర్వహించారని, బస్సులు పెట్టి... భోజనం పెట్టారని, సభ ను ఫెయిల్ చేయాలని చూశారని, కానీ జనం తరలి వచ్చారన్నారు. కావాలని హసన్ పర్తి వద్ద ట్రాఫిక్ జాం చేస్తే అక్కడి నుంచి ప్రజలు నడుచుకుంటూ వచ్చారని చెప్పారు. కోట్ల మంది చూసే క్రికెట్ కూడా కాదని కేసీఆర్ సభను లైవ్ లో చూశారని చెప్పారు. సభకు రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని, మళ్లీ వాళ్ల యధాతథంగా భూములు ఇచ్చే బాధ్యత తమదేనని చెప్పారు.

# యువతకు క్రీడా స్ఫూర్తి ఆత్మ స్థైర్యాన్నిస్తుంది

• చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** యువతకు క్రీడా స్ఫూర్తి ఆత్మస్థైర్యాన్ని ఆత్మగౌరవాన్ని ఇస్తుందని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు.సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ ఎఫ్ జంక్షన్ సమీపంలో గల ది పెవిలియన్ గ్రౌండ్ లో గాడ్స్ వీరేష్ లింగం బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రీడలలో విజయాలు సాధించడం, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, కష్టపడి పనిచేయడం ద్వారా వారు తమపై నమ్మకం పెంచుకుంటారని అన్నారు.
**ఆత్మగౌరవం:**
క్రీడలు యువతకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును ఇస్తాయని, క్రీడలలో రాణించినప్పుడు, తమను తాము ప్రత్యేకమైన వ్యక్తులుగా భావిస్తారు. ఇది వారిలో ఆత్మగౌరవం ప్రభావం పెంచుతుందని,శారీరక మానసిక ఆరోగ్యం: క్రీడలు యువతకు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగం. క్రీడలు ఆడటం వల్ల, వారి శరీరంలోని కండరాలు ఎముకలు బలంగా ఉంటాయి. అంతేకాకుండా, క్రీడలు వారి మానసిక ప్రశాంతతను ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో ఆత్మవిశ్వాసం

• క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సీఐ





**చేవెళ్ల, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఆటలతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు అని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవచ్చు అని మున్సిపల్ కమిషనర్ యోగేష్, సీఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జెపి విలేజ్ ప్రీమియర్ లీగ్ సీజన్ - వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను (ప్రసాద్ (బిజ్జు), హరీష్ రెడ్డి లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొద్దు లావణ్య శ్రీనాధ్ రెడ్డి, బొద్దు పాపిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ కుమార్, నందు, శివకుమార్, రాజు, శ్రీనివాస్, మల్లేష్, ప్రశాంత్, వెంకటేష్, మోహన్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

**SHRIRAM Finance**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నావి ముంబయి-400710.
జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు తెలియజేస్తూ అమ్మకపు నోటీసు**

**దిగువవారికి: 1) పుష్ప లత పల్లపు, భర్త లక్ష్మయ్య,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: పి.బి.పి. కన్‌స్ట్రక్షన్స్, నివాసం: ఇం.నెం. 1-2-147/5, గౌతమ్ నగర్, ఎస్‌సిసిఎల్ మెయిన్ హాస్పిటల్ దగ్గర, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 8801158143. **2) భాను ప్రకాష్ పల్లపు, తండ్రి లక్ష్మయ్య,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ఖమ్మంలోని పి.బి.పి. కన్‌స్ట్రక్షన్స్, నివాసం: ఇం.నెం. 1-2-147/5, గౌతమ్ నగర్, ఎస్‌సిసిఎల్ మెయిన్ హాస్పిటల్ దగ్గర, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 8801158143, **3) పల్లపు శంకర్ రావు, తండ్రి లక్ష్మయ్య,** వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: ఎస్‌సిసిఎల్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 1-2-147/5, గౌతం నగర్, ఎస్‌సిసిఎల్ మెయిన్ హాస్పిటల్ దగ్గర, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 8464087877, **4) మంద హనుమంతు, తండ్రి ముత్తయ్య,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: ఎస్‌సిసిఎల్‌లోని షాపు, నివాసం: ఇం.నెం. 4-2-81/5, రాంనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెల్: 9866787892.
సర్/మేడమ్,
**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధనలతో చదవబడు ప్రకారం బకాయి ఉన్న మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు వీలుగా పుష్ప లత పల్లపు (రుణగ్రహీత)కు చెందిన ఆస్తుల అమ్మకానికి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు.
**రిఫరెన్స్: రుణ ఒప్పంద నెం. KTGDMTF1807290012.**
1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మేము అనగా మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలనమై, తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారు సి.పి. నెం. 69-76/2022, తేది: 09.11.2022న జారీ చేసిన ఆదేశాల ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. దీని యొక్క వ్యవస్థాపన తేది: 30.11.2022) "కార్పొరేట్ వ్యవహారల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం. **రిజిస్టర్డ్ కార్యాలయం:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్. 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 మరియు జోనల్/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001 వారు దిగువ నోటీసు జారీ చేయుచున్నారు.
2) సెక్యూర్డ్ క్రెడిటార్ - **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **18.08.2023** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది, 06.01.2025 నాటికి బకాయి మొత్తం **రూ. 1,17,60,199/- (రూపాయలు ఒక కోటి పదిహేడు లక్షల అరవై వేల నూట తొంభై తొమ్మిది మాత్రమే)** (ఎఆర్‌సి నెం. 280/2021లో ఆర్బిట్రల్ వారి ఉత్తర్వు తేది: 30.06.2022 ప్రకారం, తీర్పులో పేర్కొన్న వడ్డీతో సహా) బకాయిలను, తదుపరి వడ్డీ/ఖర్చులను అందులో నిర్దేశించిన గడువులోపు తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతున్నాము. నిర్దేశించిన గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించకపోయిన కారణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 (4) క్రింద 21.02.2023న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు మరియు తదనంతరం సదరు అధీకృత అధికారి **గౌరవనీయ సిజెఎం ఖమ్మం వారి ఎదుట సెక్షన్ 14(1) క్రింద క్రిమినల్ ఎంపి నెం. 23/2025తో బకాయి మొత్తం రూ. 1,17,60,199/- (రూపాయలు ఒక కోటి పదిహేడు లక్షల అరవై వేల నూట తొంభై తొమ్మిది మాత్రమే)** లను భవిష్య వడ్డీతో కలుపుకొని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 14 ప్రకారం కోర్టు వారి కార్యనిర్వాహక సహాయంతో **తేది: 09.04.2025**న భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనది.
3) సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు, దీని ఫలితంగా దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా 30 రోజుల తర్వాత ఈ నోటీసు అందుకున్న తర్వాత/ఈ ప్రకటన ప్రచురణ తర్వాత, ఇ-వేలం అమ్మకం ప్రకటన ద్వారా విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు దీనితో పాటుగా ఆస్తి యొక్క రిజర్వు ధర, సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, ఇ-వేలం నిర్వహణకు సంబంధించిన వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
4) ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన ఖర్చులతో సహా, అమ్మకంపు నోటీసు ప్రచురించే తేదీకి ముందే చెల్లించమని మేము మిమ్మల్ని కోరుతున్నాము, అట్టి చెల్లించిన యెడల ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చును. **నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజుల ముందు మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేసినట్లయితే,** పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించవలసిన మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం తప్ప క్రింది సంతకందారుకు వేరే మార్గం ఉండదని దయచేసి గమనించగలరు.
**అమ్మకమునకు ఉద్దేశించిన ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 8(6)కి అనుగుణంగా జారీ చేయడమైనది.**
మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు ఎటువంటి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

**స్థిరాస్తి వివరణ**
**ఆస్తి యజమాని పేరు: పుష్ప లత యొక్క డాక్యుమెంట్ నెం: 8835/2018**
**ఐటం నెం. 1:** ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మం॥, హెచ్/ఓ. పుత్తకోట గ్రా॥, వెలుగుమట్ల గ్రా॥ వద్ద సర్వే నెం. 146/1లో 113.55 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన గృహము ప్లాట్ నెం. 23 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** దొండ బుచ్చి రామయ్య యొక్క వ్యవసాయ భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 23 భాగము, **దక్షిణం:** కె. యాదగిరి మరియు తులస్య యొక్క భూమి.
**ఐటం నెం. 2:** ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మం॥, పుత్తకోట గ్రామ పంచాయతీ పరిధిలో వెలుగుమట్ల గ్రా॥ వద్ద సర్వే నెం. 146/1లో గృహము ప్లాట్ నెం. 43లో 250 చ॥గ॥లు, గృహము ప్లాట్ నెం. 44లో 251.17 చ॥గ॥లు, గృహము ప్లాట్ నెం. 45లో 242 చ॥గ॥లు, గృహము ప్లాట్ నెం. 46లో 242 చ॥గ॥లు, గృహము ప్లాట్ నెం. 47లో 242 చ॥గ॥లు, గృహము ప్లాట్ నెం. 48లో 291.66 చ॥గ॥లు మరియు గృహము ప్లాట్ నెం. 49లో 500 చ॥గ॥లు, మొత్తం 2018.83 చ॥గ॥ల విస్తీర్ణములోని ఒక కాంపాక్ట్ బ్లాక్ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** కుతుంబాక రామయ్య, అంజయ్య మరియు ఇతరుల యొక్క వ్యవసాయ భూమి, **పడమర:** 25 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 25 అడుగుల వెడల్పు రోడ్డు మరియు ఇతరుల యొక్క భూమి, **దక్షిణం:** కె. యాదగిరి మరియు తులస్య యొక్క భూమి.
తేది: 21.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఖమ్మం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**Chola** Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | లోన్ అకౌంట్ నంబర్: HL05ERI000072858<br>1. శ్రీ/శ్రీమతి మహేష్ రతిపెల్లి<br>2. శ్రీ/శ్రీమతి మంజుల రతిపెల్లి<br>ఇరువురి నివాసం: ఇంటి నంబర్ 1-19, కథెర్‌సాల, అంగరాజ్‌పల్లి, హనుమాన్ ఆలయం దగ్గర, చెన్నూర్, తెలంగాణ - 504201 మరియు : ఎపిఎ / ఇంటి నెం.2-85/1 కథెర్‌సాల ప్రాంతం నివాస భవనం కథెర్‌సాల గ్రామం చెన్నూర్ మండలం మంచిర్యాల జిల్లా 504201 తెలంగాణ రాష్ట్రం కథెర్‌సాల ప్రాంతం నివాస భవనం కథెర్‌సాల గ్రామం చెన్నూర్ మండలం మంచిర్యాల జిల్లా 504201 తెలంగాణ రాష్ట్రం హనుమాన్ ఆలయం దగ్గర చెన్నూర్ 504201 | Rs. 21,80,000/- | 22.04.2025<br>22.04.2025 నాటికి రూ. 23,79,494/- (రూపాయలు ఇరవై మూడు లక్షలు డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు మాత్రమే) | మంచిర్యాల జిల్లా, ఎస్ఆర్ఓ మంచిర్యాల, కథెరసాల మండలం, కథెరసాల గ్రామ పంచాయతీ పరిధిలోని 680 చ.అ.ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 2-85/1 గల గృహముతో కలుపుకొని 240 చ.గ.ల విస్తీర్ణము గల కథెరసాల గ్రామంలో ఉన్న ఇంటి యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: రోడ్డు, పశ్చిమం: భాను రెడ్డి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: బుసారి గంగేష్ ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఇట్ల శ్రీనివాస్ ఓపెన్ ప్లేస్. |
| 2 | లోన్ అకౌంట్ నంబర్: HL30ERI000103867<br>1. శ్రీ/శ్రీమతి రమేష్ నామని<br>2. శ్రీ/శ్రీమతి. నామని స్వప్న<br>ఇరువురి నివాసం: ఇం.నెం. .1-118, కథెర్‌సాల, ఆదిలాబాద్, ఆంధ్ర ప్రదేశ్- 504201, మల్లన్న ఆలయం, ఆదిలాబాద్, తెలంగాణ - 504201 మరియు: ఇం.నెం. 2-67, ఇం.నెం. 2-67, కథెర్‌సాల గ్రామం, చెన్నూర్ మండలం, మంచిర్యాల జిల్లా, కథెర్‌సాల గ్రామం, చెన్నూరు మండలం, మంచిర్యాల జిల్లా, తెలంగాణ, 504201 | Rs. 22,00,000/- | 22.04.2025<br>22.04.2025 నాటికి రూ. 23,42,117/- (రూపాయలు ఇరవై మూడు లక్షలు నలభై రెండు వేల నూట పదిహేడు మాత్రమే) | మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మండలం, కథెరసాల గ్రామ పంచాయతీ పరిధిలోని కథెరసాల గ్రామం వద్ద ఉన్న 242 చ.గ.లు = 202.33 చ.మీ.ల విస్తీర్ణము గల భూమితో కలుపుకొని 600 చ.అ.ల ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌తో ఇంటి నెం. 2-67 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు : రోడ్డు, పడమర : మొలుగూరి రాజయ్య భూమి, ఉత్తరం : రాఘవ రెడ్డి భూమి, దక్షిణం : మాదాసు రాజయ్య భూమి. |
| 3 | లోన్ అకౌంట్ నంబర్: HL05ERI000037348<br>1. శ్రీ/శ్రీమతి బాపు చల్లా<br>2. శ్రీ/శ్రీమతి ప్రవీణ్ చల్లా<br>3. శ్రీ/శ్రీమతి సమ్మక్క చల్లా<br>అందరి నివాసం: ఇం.నెం. 1-15, కథెర్‌సాల, అంగరాజ్‌పల్లి, ఆదిలాబాద్, మల్లన్న ఆలయం, చెన్నూర్, తెలంగాణ- 504201 మరియు: సర్వే నెం. 520/2, ఇం.నెం. 1-15, కథెర్‌సాల గ్రామం, చెన్నూర్ మండలం, మంచిర్యాల జిల్లా-504201. మల్లన్న ఆలయం దగ్గర చెన్నూరు 504201 | Rs. 30,00,000/- | 22.04.2025<br>22.04.2025 నాటికి రూ. 31,26,969/- (రూపాయలు ముప్పై ఒక లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది మాత్రమే) | మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మండలం, కథెరసాల గ్రామం, సర్వే నెం. 520/2^A లో ఉన్న 242 చ.గ.ల విస్తీర్ణంలో గల ఇంటి ప్లాట్ భూమి యావదాస్తి. సరిహద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : దాత భూమి, ఉత్తరం : చేదెళ్లి రాజయ్య భూమి, దక్షిణం : భూసరి రాజయ్య ఇల్లు. |
| 4 | లోన్ అకౌంట్ నంబర్: LAP1MOO000096134<br>1. శ్రీ/శ్రీమతి ఎండి పర్వేజ్ బేగ్<br>2. శ్రీ/శ్రీమతి మొహమ్మద్ హసైన్ బేగ్<br>3. శ్రీ/శ్రీమతి పర్వీన్ బేగం<br>అందరి నివాసం: 6-3-37/బి/ఎ/3 హనుమాన్‌పురా నగర్ మహబూబ్‌నగర్, టెంపుల్ దగ్గర, మహబూబ్ నగర్, తెలంగాణ - 509001 మరియు: ఇం.నెం. 6-3-37/బి/ఎ/3, ప్లాట్ నెం. 23లో కొంత భాగం, హన్మాన్‌పురా, మహబూబ్ నగర్, మహబూబ్ నగర్ మహబూబ్ నగర్, తెలంగాణ- 509001. | Rs. 18,80,000/- | 25.04.2025<br>16.04.2025 నాటికి రూ. 20,03,332/- (రూపాయలు ఇరవై లక్షలు మూడు వేల మూడు వందల ముప్పై రెండు మాత్రమే) | మహబూబ్‌నగర్ జిల్లా & మహబూబ్‌నగర్ శివారు మండలం, బండమీదపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ హెచ్/ఓ వద్ద సర్వే నం. 676 లోని 100 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్ నెం. 23లో భాగం. సరిహద్దులు : తూర్పు : ప్లాట్‌లోని మిగిలిన భాగం, పశ్చిమం : 15'0" రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 17, దక్షిణం : 20'0" రోడ్డు. |
| 5 | లోన్ అకౌంట్ నంబర్: HL05IDD000043278<br>1. శ్రీ/శ్రీమతి స్వాతి మెతుకుసిద్ది<br>2. శ్రీ/శ్రీమతి మెతుకు సాగర్<br>ఇరువురి నివాసం: ఇం.నెం. 3-22 జాలపల్లి, మద్దూర్ మండలం జలపల్లె వరంగల్, మెయిన్‌రోడ్, మద్దూర్, తెలంగాణ - 506367 మరియు సర్వే నెం. 24/ఎ1-2/2, ఇం.నెం. 3-75/10 దగ్గర, జలపల్లి గ్రామం, ధూళిమిట్ట మండలం, సిద్దిపేట జిల్లా, పోచమ్మ దేవాలయం దగ్గర మద్దూర్ 506367. | Rs. 18,00,000/- | 25.04.2025<br>16.04.2025 నాటికి రూ. 20,13,723/- (రూపాయలు ఇరవై లక్షలు పదమూడు వేల ఏడు వందల ఇరవై మూడు మాత్రమే) | సిద్దిపేట్ జిల్లా, ధూళిమిట్ట మండలం, జలపల్లి గ్రామం వద్ద ఉన్న 484 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నం. 24/ఎ1-2/2 ప్రాంతంలో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : మెతుకుసిద్ది వజ్రవ్వ ఓపెన్ ప్లేస్, ఉత్తరం : గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం : మెతుకుసిద్ది రాంరెడ్డి ఓపెన్ ప్లేస్. డిపాజిటర్ లేకపోవడంతో పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమె సెట్ చేసుకున్నారు. |

[illegible]
ప్రదేశం: మంచిర్యాల, మహబూబ్ నగర్, సిద్దిపేట్, తెలంగాణ సం/- అధీకృత అధికారి
తేది: 22.04.2025 / 25.04.2025 చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# నిబంధనలకు విరుద్ధంగా ఫస్ట్ ఎయిడ్ క్లినిక్

• సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్28,(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సి. ఉమా గౌరీ క్లినికల్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఎస్టాబ్లిష్‌మెంట్స్ అక్ట్ (సీఈఏ) ప్రకారం ఉన్న నిబంధనలు సెక్షన్ల ప్రకారం, అవసరమైన రిజిస్ట్రేషన్. పాటించకపోవడం వలన, మల్కాజిగిరి ప్రాంతంలో ఉన్న ఎం ఎస్ వర సిద్ధి వినాయక ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా ఉన్నందున సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా శోభ రాణి పాల్గొన్నారు.

# దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవి వర్మ

**రాజా రవివర్మ జయంతి**



రామ కిష్టయ్య సంగనభట్ల రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు - జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావనిలోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంఠం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి. 1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారతదేశంలో ప్రశంసా పాత్రమై, కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు. పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచుకున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చివేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై-పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

# సాగునీటి వివక్షతపై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

**ఆర్. విద్యా సాగర్‌రావు వర్ధంతి**



వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టు ల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హెూదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపు లపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహాను భావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 %-% 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరిం గులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజనీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజ నీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు.

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగా హన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించ బడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు. 2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజ నీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాల న్నింటినీ కలిపి.. 'నీళ్లు-నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా

సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంత కాలం ఆనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**


## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

- **కాశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు**
- **మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ**

**శ్రీనగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహెూదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు. పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహెూదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హెూదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హెూదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

# ప్రజాసేవలో ఘనాపాఠీ.. రారెవరూ ఆయనకు సాటి

**వావిలాల గోపాలకృష్ణయ్య వర్ధంతి**




నీతి, నిజాయతీలకు మారుపేరు, నిబద్ధతకు ప్రతిరూపం ఆయన. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన ప్రజా నాయకుడు. రాజకీయాల విలువలకు పెద్దపీట వేసి, ప్రజాపోరాటాల్లో పాల్గొన్న చైతన్యశాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ శాసనసభ్యుడు, గ్రంథాలయోద్యమ సారథి, రాష్ట్ర తొలి అధికార భాషా సంఘం అధ్యక్షుడు, బహుగ్రంథకర్త. పోరాట యోధుడు, ప్రజా సేవకుడు. ఆజన్మ బ్రహ్మచారి, అపర భీష్ముడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఖాదీ దుస్తులతో, చేతిలో ఖాదీ సంచితో నిరాడంబరంగా కనిపించే అజాత శత్రువు.ఆయన గురించి ఎంత రాసినా తక్కువే. ఆయనే ప్రజలు మెచ్చిన నేత...వావిలాల గోపాల కృష్ణయ్య. వావిలాల గోపాలకృష్ణయ్య (సెప్టెంబరు 17, 1906 - ఏప్రిల్ 29, 2003) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు, పద్మ భూషణ పురస్కార గ్రహీత. కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత. 1906 సెప్టెంబరు 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో వావిలాల నరసింహం, పేరిందేవి దంపతులకు నాలుగో సంతానంగా జన్మించారు. పలనాడు పుల్లరి సత్యాగ్రహంలో గార్లపాటి హనుమంతరావు తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యుడిగా ఉంటూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావల్సిందేనని పట్టుబట్టారు. 1925లోనే సత్తెనపల్లిలో 'శారదానిలయం' అనే గ్రంథాలయాన్ని, వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ హయ్యర్ స్టడీస్ అనే సంస్థని గుంటూరు అరండల్‌పేటలో ఏర్పాటు చేశారు. 1974 - 77 కాలంలో తెలుగు అధికారభాషా సంఘం అధ్యక్షునిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సివిక్ బోర్డు సభ్యుడిగా పనిచేసారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి, గెలుపొందారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం ఏర్పడటంతో అక్కడ పోటీ చేసి తొలి శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలు అందించారు. 1952, 1955, 1962, 1972 ఎనికల్లో వరుసగా నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలిచి 19 ఏళ్ల పాటు ప్రజా సేవలో నిలిచారు. ఆయన కృషి ఫలితంగానే శాతవాహన నూలు మిల్లు, ఫణిదం చేనేత సహకార సంఘం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటయ్యాయి. సమాజంలో అసమానతలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. మద్యపాన నిషేధ ఉద్యమ సంస్థ బాధ్యుడిగా, గ్రంథాలయ ఉద్యమ రథ సారధిగా, దళిత, గిరిజనోద్ధరణ ఉద్యమ నాయకుడిగా ఆయన ముందు నడిచారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలను అందుకున్నారు. ఏక సంథాగ్రాహి, తెలుగు ఆంగ్ల భాషలలో అనేక గ్రంధాలు రచించిన మేధావి. తెలుగులో నలభై అయిదు, ఆంగ్లంలో పదహారు పుస్తకాలు రచించారు.1922లో 'శివాజీ', 1947లో మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి? 1951లో విశాలాంధ్రం, 1976-77లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం తదితర రచనలు చేశారు. పత్రికా విలేఖరిగా ప్రారంభించి ప్రజా సేవకే సర్వం త్యాగం చేసిన త్యాగశీలి, ధన్య జీవి గోపాలకృష్ణయ్య. సుదీర్ఘమైన ఆయన ప్రజా జీవిత ప్రస్థానంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 'విశాలాంధ్ర' ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం. అన్నిటికన్నా అతి ముఖ్యమైనది నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కోసం ఆయన చేసిన కృషి మరువ రానిది. నాటి ప్రధాని నెహ్రూ చేత ఆ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేయించటంలో వావిలాల కృషి మరవ లేనిది. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' అనే సత్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం వీరిని 'పద్మ భూషణ్' బిరుదుతో సత్కరించింది. చివరి రోజులలో ఆనారోగ్యానికి గురై నిమ్స్‌లో కొంతకాలం వైద్యం చేయించుకొన్న ఆయన 2003 ఏప్రిల్ 29న మరణించారు. వావిలాల శత జయంతిని పురస్కరించుకొని 2006 సెప్టెంబర్ 14వ తేదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నాటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, నాటి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు, నాటి సహకార శాఖ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరుల భాగస్వామ్యంతో సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో వావిలాల గోపాలకృష్ణయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

**బంకుపల్లె మల్లయ్యశాస్త్రి జయంతి**



బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పించాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయినప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు. తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృశ్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు. ఆయన ఆంధ్రపత్రిక, భారతి పత్రికలద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు.

మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు.

మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రివద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమీందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్లమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సమయానికి పంచ.కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణశాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌడూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు. మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు. తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు. బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు. 1912లో కలకత్తా సంస్కృత విద్యా పీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు "పురాణ వాచస్పతి" అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# అంతర్జాతీయ నృత్య దినోత్సవం: భావాల్ని కలిపే కళోత్సవం

**- అంతర్జాతీయ నృత్య దినోత్సవం**



ప్రపంచమంతా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న అంతర్జాతీయ నృత్య దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. నృత్యం ఒక కళ మాత్రమే కాదు ౦ అది సంస్కృతుల్ని కలిపే వేదిక, భావాల్ని పలికించే మాధ్యమం, మానవ అనుభూతుల ఆవిష్కరణ. ఈ దినోత్సవం, నాట్య కళ గొప్పతనాన్ని గుర్తుచేస్తూ, దానికి గౌరవం కల్పించే ప్రత్యేకమైన రోజు. ఈ దినోత్సవాన్ని 1982లో యునెస్కో ఆధీనంలోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ స్థాపించింది. ఆధునిక బ్యాలెట్ నృత్యానికి పితామహుడిగా భావించే జీన్-జార్జెస్ నోవెర్రే (1727%-%1810) పుట్టిన రోజును పురస్కరించుకుని ఏప్రిల్ 29 తేదీని ఎంపిక చేశారు. నోవెర్రే నృత్యాన్ని కేవలం రూపా చిత్రాల సమాహారంగా కాకుండా, భావావేశాల్ని మిళితం చేసే కథనంగా అభివృద్ధి చేశాడు. ఆయన రచించిన "%ూవ్వతీం శీఅ ఋఅషఱఅస్త్ర ఖఅం దీఉశ్రీశ్రీవ౦%" నాట్యరంగంలో మైలురాయిగా నిలిచింది. అంతర్జాతీయ నృత్య దినోత్సవం ప్రధాన లక్ష్యాలు: నృత్య కళ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా చాటడం. వివిధ నృత్యరూపాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడం. రాజకీయ, జాతీయ, సాంస్కృతిక భేదాలు లేకుండా ప్రజలను నృత్యం ద్వారా ఏకం చేయడం.నృత్యం ప్రాముఖ్యతను నలుదిశలా వ్యాప్తి చేస్తారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా అనేక నృత్య ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, పోటీలు, సదస్సులు నిర్వహిస్తారు.నాట్య పాఠశాలలు, ప్రధాన నగరాల్లో జరిగే బహుళ సంస్కృతుల నృత్య ప్రదర్శనలు, కళల బంధాన్ని మరింత బలపరుస్తాయి. కొన్నిచోట్ల ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, కళాకారులను ప్రోత్సహిస్తాయి. నృత్యం కేవలం శరీర చలనం కాదుబీ అది: భావావేశాలకు ఆకారమిచ్చే నిశబ్ద భాష, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉపశమనం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494**

# సమాజాన్ని ఏకం చేసే సాధనం కళ మాత్రమే !

**అంతర్జాతీయ నాట్య దినోత్సవం**

నాట్యం ఓ విశ్వ భాష. ప్రపంచ ప్రజలను ఏకం చేయగల శక్తివంతమైన సాంస్కృతిక సాధనం. నాట్యాన్ని మెచ్చని నరులుండరు. నాట్యం చేయడానికి వేదికను ఎక్కడం లేదా నాట్యాన్ని వీక్షించడానికి కళాభిమానిగా ప్రేక్షకుల్లో ఉంటూ కళను ఆస్వదించడం తరుచుగా చేస్తున్నాం. ఒక మహాద్భుత అనుభూతిని, ప్రేరణను, అమితానందాన్ని అందిస్తున్నది నాట్య కళ. వివిధ ప్రాంతాల, దేశాల ప్రజలు వేరు వేరు నాట్య రూపాలను ప్రోత్సహిస్తున్నారు లేదా ప్రచారం చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. నాట్య కళ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏట 29 ఏప్రిల్ రోజున విశ్వవ్యాప్తంగా "అంతర్జాతీయ నాట్య దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డాన్స్ డే"ను యునెస్కోతో కలిసి ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా 1982 నుంచి నిర్వహించడమ ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రఖ్యాత నాట్య కళాకారులు జీన్స్ జార్జెస్ నవ్వేరీ జన్మదినం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.

**నాట్యకళకు 9,000 ఏండ్ల చరిత్ర:**

స్వయం ప్రకటనకు నిలువెత్తు నిదర్శనం నాట్యం మాత్రమే. దాదాపు 9,000 ఏండ్ల క్రితమే ప్రారంభమైన నృత్య కళ నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజల వన్నులు పొందుతున్నది. సాంస్కృతిక సరిహద్దులు చెరుపుతూ విశ్వవ్యాప్తం కావడం, వైవిధ్యభరితమైన మానవాళిని ఒకే వేదికపైకి తీసుకురావడం, కళాభిమానులకు మానసిక ప్రశాంతతను చేకూర్చడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన నాట్యకళ ఆనందాలు పంచుతూ దేహం, మనసు, హృదయం, ఆత్మలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. నాట్యం ద్వారా వ్యక్తిగత అభినయం, శరీర భాగాల సమన్వయం, భావోద్వేగాలను ఆకర్షణీయంగా వ్యక్తీకరించడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం జరుగుతుంది.

**భారతంలో వైవిధ్యభరిత నాట్యకళ:**

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సువిశాల భారతంలో ఎన్నో శాస్త్రీయ, జానపద నాట్యాలు ప్రజాదరణను పొందాయి. భారత సంగీత అకాడమీ గుర్తించిన ఎనిమిది శాస్త్రీయ నృత్య కళల్లో భరతనాట్యం, కూచిపూడి, కథకుల, కథక్, ఒడిసి, మోహినీయాట్టం, మణిపురి, సత్రియాలు వస్తాయి. భారత దేశవ్యాప్తంగా 29 జానపద నాట్య కళారూపాలను గుర్తించినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో బహుళ ప్రచారం పొందిన జానపద నాట్యాల్లో విలాసిని, భామాకలాపం, వీర నాట్యం, డప్పు, తప్పెటగుళ్లు, లంబాడి, ధింసా, కోలాటం, పేరిణి, బుర్ర కథ, గుస్సాడి, చిందుల బాగోతం, బుట్ట బొమ్మలు, బోనాలు లాంటివి ఉన్నాయి. డిజిటల్ యుగంలో నాట్య కళను సజీవంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు చొరవను చూపాలి. నాట్యకళను యువతలో ప్రోత్సహించాలి. నాట్య కళాకారులను తగు రీతిలో గుర్తించడం, చిన్నారులకు నాట్య శిక్షణ ఇప్పించడం, నాట్య కళాశాలలను ఏర్పాటు చేయడం, నాట్య శిక్షణ ఇచ్చే గురువులను ప్రోత్సహించడం, నాట్య కళ పట్ల సమాజంలో చిన్న చూపును రూపుమాపడం లాంటి చర్యలు సత్వరమే తీసుకొని మన నాట్యకళా వారసత్వ సంపదను రాబోయే తరానికి అందించే ప్రయత్నాలు జరగాలి.

**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల



**ఏలూరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు విరీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు- అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

# మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్

**- రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్టు- సుప్రీంకోర్టు పేర్కొంది.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. మరోవైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సీఐడీ.. దీంతో, సీఐడీ దాఖలు చేసిన కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్ రెడ్డి తరపు న్యాయవాది.. ఇక, లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ అడ్వకేట్ అభిషేక సింఘ్వీ .. మిథున్ రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక సింఘ్వీ.. ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే.. మద్యం స్కామ్ కేసులో మిథున్ రెడ్డిని 8 గంటల పాటు- విచారించారు సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు.. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డి పాత్ర, అదాన్ డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై మిథున్ రెడ్డిని ప్రశ్నించినట్లు- సమాచారం.. అయితే, ఇదంతా ఓ కట్టు-కథ, గతంలో కూడా అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్ రెడ్డి.. గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు, ఏ ఒక్క ఆరోపణ కూడా ఇప్పటి వరకు ప్రూవ్ కాలేదన్నారు. తమ సొంత భూమిని అటవీభూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే.. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక, బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేవిరీ మాట్లాడలేనని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

# తిరుపతిలో ఘోరరోడ్డు ప్రమాదం

**- ఘటనా స్థలంలో ఐదుగురు దుర్మరణం**

**తిరుపతి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

# చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం

**- మంత్రి నారాయణ వెల్లడి**



**విజయవాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ- బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు.

# కుప్పంలో మారి సమీకరణాలు

**- టీడీపీ వశమైన మున్సిపాలిటీ**

**- మున్సిపల్ ఛైర్మన్‌గా సెల్వరాజు ఎన్నిక**

**చిత్తూరు, ఏప్రిల్28 (ఆర్ఎన్ఎ):** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తెలుగుదేశం పార్టీ ఇచ్చింది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినిథ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గం పరిధిలో ఉన్న కుప్పం మున్సిపాలిటీని టీడీపీ తన ఖాతాలో వేసుకుంది .. చివరి నిమిషంలో చోటు- చేసుకున్న అనూహ్య పరిణామాలతో టీడీపీ ఖాతాలోకి కుప్పం మున్సిపల్ ఛైర్మన్ పీఠం చేరిపోయింది.. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక చివరి నిమిషంలో.. వైసీపీ నుండి టీ-డీపీ గూటికి చేరుకున్నారు నలుగురు కౌన్సిలర్లు.. దీంతో.. టీడీపీకి మద్దతు తెలిపిన సభ్యుల సంఖ్య 15 మందికి చేరింది.. 6 వార్డు నుంచి ప్రానిథ్యం వహిస్తోన్న వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు.. కుప్పం మున్సిపాలిటీ- తమ ఖాతాలో పడడంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.. కుప్పం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వేళ చివరి నిమిషంలో వైసీపీకి షాక్ ఇచ్చారు కౌన్సిలర్లు.. వైసీపీ నుండి టీ-డీపీలో చేరారు నలుగురు కౌన్సిలర్లు.. టీ-డీపీకి 14 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపగా.. వైసీపీ నుండి ఎనిమిది మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు అయ్యారు.. మొత్తం 14 కౌన్సిలర్లు.. ఎమ్మెల్సీ ఓటు- కలసి 15 ఓట్లతో కుప్పం మున్సిపాలిటీ- ఛైర్మన్ ఎన్నికలో విజయం సాధించింది టీ-డీపీ.. 5వ వార్డుకు చెందిన వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు.. దీంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.



# గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

- పోర్టు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు
- మార్చి 2026 నాటికిపూర్తి చేసేలా లక్ష్యం
- మచిలీపట్లనం పోర్టు పనులు పరిశీలించిన మంత్రులు

**మచిలీపట్నం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్ట్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి విరీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సవిరీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్ష్యేంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల పురోగతిపై మేము ప్రతీ నెలా సవిరీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్‌ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు.

# బొబ్బిలి మున్సిపాలిటీపైనా అవిశ్వాసం

**నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్**

**బొబ్బిలి, ఏప్రిల్28(ఆర్ఎన్ఎ):** వరుసగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను కైవస చేసుకుంటున్న కూటమి నేతలతు విజయనగరం జిల్లా బొబ్బిలి పురపాలక సంఘం పైనా కన్నేశారు. తాజాగా ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం ఖరారైంది. మంగళవారం ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌల్సిలర్లు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సమాచారం అందించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. బొబ్బిలి కౌన్సిల్‌కు మొత్తం 31 మంది సభ్యులు ఎన్నిక కాగా.. ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం కొనసాగుతున్న 30 మంది సభ్యుల్లో 10 మంది తెదేపా, మిగిలిన 20 మంది వైకాపా కౌన్సిలర్లు ఉన్నారు. వైకాపా కౌన్సిలర్లలో 10 మంది ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఛైర్మన్ మురళీ కృష్ణారావుకు వ్యతిరేకంగా వీళ్లంతా ఓటింగ్‌కు సిద్ధమయ్యారు. వైకాపా అసమ్మతి వర్గం మద్దతుతో కూటమి సంఖ్యా బలం 20కి చేరింది. దీంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు కూటమి సిద్ధమైంది. ఈ నెల 2న జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు అవిశ్వాస తీర్మాన నోటీ-సు అందజేశారు. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక శిబిరాల నుంచి వైకాపా, కూటమి కౌన్సిలర్లు పురపాలక కార్యాలయానికి రానున్నారు.

# ప్రభుత్వ విధానాలు ఎండగట్టేలా ప్రజల్లోకి పార్టీ ప్రతినిధులకు సజ్జల సూచన

**అమరావతి,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ):** పార్టీ ఆలోచనలు, విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రత్యర్థులకు దీటుగా ఎలా తీసుకెళ్లాలనే అంశాలను అర్థం చేసుకుని ముందుకెళ్లాలని వైసిపి కో- ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధికార ప్రతినిధులతో సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన కార్యదర్శులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పూడి శ్రీహరి పాల్గొన్నారు. మీడియా ద్వారా ప్రజలను భ్రమల్లో పెట్టి బలమైన అత్యంత శక్తిమంతమైన దురాలోచన చేయగలిగే ప్రత్యర్థిని ఎదుర్కొంటున్నామని సజ్జల తెలిపారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకుంటే స్మార్ట్‌ఫోన్ సాయంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లొచ్చని తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధులుగా అవగాహన అవసరమని, చంద్రబాబు ఏమి చేసినా చారిత్రక అవసరం అన్నట్లు- మీడియాతో ప్రచారం చేస్తున్నారని, ఎక్కువగా ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు పెట్టు-కుని ఫేక్ ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. వక్ఫ్ బిల్లును వైసిపి వ్యతిరేకించిందని, దాన్ని కూడా తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. అనేక స్కాములు చేస్తూ ఆధారాలు ఉన్నా వాటిని బయటకు రానీయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టులు వచ్చినా రాకపోయినా అడ్వాన్సులు పేరిట దోచుకుంటున్నారని ఆరోపించారు. అపోహలు, అనుమానాలతో వైసిపికి దూరమైన వారిని దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పేరుతో చంద్రబాబు ఆడుతున్న వికృత క్రీడను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అన్నారు. ప్రజా తీర్పుతో గెలిచిన వారిని పార్టీ ఫిరాయించేలా చేసి పదవులు దక్కించుకుంటే వాటికి విలువ ఉంటు-ందా? అని ప్రశ్నించారు. కుప్పంలో బలం లేకపోయినా టిడిపి గెలిచిందంటే అంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు. దౌర్జన్యాలు, దాడులతో వైసిపి నాయకులను బెదిరిస్తున్నారన్నారు.

# టీడీపీ ఖాతాలో పడ్డ గుంటూరు మేయర్

**- మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ప్రమాణం**

**గుంటూరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థిగా మేయర్ ఎన్నికల బరిలోకి దిగిన కోవెలమూడి రవీంద్ర.. 34 ఓట్లతో గెలుపొందరు.. కోవెలమూడి రవీంద్రకు అనుకూలంగా 34 ఓట్లు- రాగా.. వైసీపీ తరపున పోటీకి దిగిన అచ్చాల వెంకట రెడ్డికి 27 ఓట్లు మాత్రమే వచ్చాయి.. దీంతో.. గుంటూరు మేయర్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో.. మేయర్ గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు.. మేయర్ ఎన్నిక సందర్భంగా కార్పొరేషన్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిల్ లో మొత్తం 63 మందిలో 32 ఓట్లు సాధిస్తే మేయర్ పీఠం దక్కించుకోవచ్చు. కానీ, కూటమి అభ్యర్థిగా 34 ఓట్లు- వచ్చాయి.. దీంతో టీ-డీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది.. ఆ తర్వాత కోవెలమూడి రవీంద్రతో మేయర్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. గుంటూరు మేయర్ ఎన్నికపై కృష్ణా- గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రత్యేక సమావేశం ద్వారా జీఎంసీ కొత్త మేయర్ గా టీ-డీపీకి చెందిన కోవెలమూడి రవీంద్ర ఎన్నికవడం సంతోషంగా ఉంది అన్నారు.. టీ-డీపీలో మొదటినుంచి కష్టపడిన వ్యక్తి కోవెలమూడి.. అలాంటి వ్యక్తి మేయర్ అవకాశం పార్టీ ఇవ్వడం అందరికీ ఆనందంగా ఉందన్నారు.. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మేయర్ గా కోవెలమూడి రవీంద్ర గెలవడం ఆనందంగా ఉందన్నారు.. గత ఇరవై ఏళ్లుగా కోవెలమూడి పార్టీకోసం కష్టపడ్డారు. నిజమైన కార్యకర్తకు పదవి లభించింది. అభివృద్ధిలో ముందుకువెళ్లాలన్నదే మా లక్ష్యం. ఈ మార్పు. ఎమ్మెల్యేలు, ఎంపీ, కార్పోరేటర్లు అందరం కలిసి గుంటూరు అభివృద్ధికి కలిసిమెలిసి పనిచేస్తామని వెల్లడించారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..

# మరికొన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీ

**- డిసిసిబి, డిసిఎంఎస్ ఛైర్మన్ల నియామకం**

**అమరావతి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల (డీసీఎంఎస్) ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ (తెదేపా), విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతారావు (జనసే) నియమితులయ్యారు.డీసీసీబీ ఛైర్మన్లుగా నియమితులు అయిన వారిలో విజయనగరం - కిమిడి నాగార్జున (తెదేపా), గుంటూరు - మాకినేని మల్లికార్జునరావు (తెదేపా),కృష్ణా - నెట్టెం రఘురామ్ (తెదేపా), నెల్లూరు - ధనుంజయరెడ్డి (తెదేపా), చిత్తూరు - అమాస రాజశేఖర్‌రెడ్డి (తెదేపా), అనంతపురం - కేశవరెడ్డి (తెదేపా), కర్నూలు - డి.విష్ణువర్ధన్‌రెడ్డి (తెదేపా), కడప - బి.సూర్యనారాయణ రెడ్డి (తెదేపా) ఉన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్లుగా శ్రీకాకుళం - అవినాష్ ఛౌదరి (తెదేపా), విశాఖ - కొట్ని బాలాజీ (తెదేపా), విజయనగరం - గొంప కృష్ణ (తెదేపా), గుంటూరు - వద్రాణం హరిబాబు (తెదేపా), కృష్ణా - బండి రామకృష్ణ (జనసేన), నెల్లూరు - గొనుగోడు నాగేశ్వరరావు (తెదేపా), చిత్తూరు - సుబ్రమణ్యం నాయుడు (తెదేపా), అనంతపురం - నెట్టెం వెంకటేశ్వర్లు (తెదేపా), కర్నూలు - జి.నాగేశ్వరయాదవ్ (తెదేపా) కడప - యర్రగుండ్ల. జయప్రకాశ్ (తెదేపా) ఉన్నారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

BAJAJ FINSERV

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్డి పూణే 411035
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఈశ్వర టవర్స్ 221111 1వ అంతస్తు మావులమ్మ టెంపుల్ సెంటర్ దగ్గర యాక్సిస్ బ్యాంక్ భీమవరం ఆంధ్రప్రదేశ్ 534201.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు 570 ఎన్‌జిఓ కాలనీ 2వ క్రాస్ రోడ్ పవర్ ఆఫీస్ ఎదురుగా కర్నూల్ రోడ్ ఒంగోలు ఆంధ్రప్రదేశ్ 523001

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలను కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేదీ & సెక్షన్ 13(2) క్రింద బకాయి మొత్తం & స్వాధీనత తేదీ |
|---|---|---|
| LAN: P519PBL6088223<br>1. మెస్సర్స్ శ్రీనివాస రైస్ అండ్ జనరల్స్ మరియు ప్రొప్రైటర్ కటకం శ్రీనివాసు, నివాసం: 5-257/1, తూర్పుతాళ్లు సెంటర్, లక్ష్మీ వారం మార్కెట్ రోడ్, తూర్పుతాళ్లు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534280 మరియు డి నం. 3-9/1 అసెస్మెంట్ నెం. 497 ఆర్ ఎస్ నెం. 49/1 తూర్పుతాళ్లు గ్రామం మరియు గ్రామపంచాయతీ, నర్సాపురం మండలం ప.గో.జిల్లా, అం.ప్ర. 534280<br>2. కటకం నిర్మలజ్యోతి & 3. కటకం శ్రీనివాసు, క్రమ సంఖ్య. 2&3 చిరునామా: డి.నెం.-3-9/1 సిరం వారి మెరక తూర్పుతాళ్లు నరసాపురం పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్ 534280 | అం.ప్ర. 534280, ప.గో.జిల్లా, నర్సాపురం మండలం, తూర్పుతాళ్లు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్ ఎస్ నెం. 49/1, అసెస్మెంట్ నెం. 497 డి.నెం. 3-9/1 లోని కామన్ ఏరియా (218 చ.గ.ల విస్తీర్ణము)లో దామాషా వాటాతో యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: సిరం కృష్ణారావు స్థలం, ఉత్తరం: సిరం రమేష్ స్థలం, పశ్చిమం: రోడ్డు, దక్షిణం: సిరం సత్యానందం స్థలం. | 15.01.2025<br>రూ. 21,26,230/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల ముప్పై మాత్రమే)<br>స్వాధీనత తేదీ 23.04.2025 |
| LAN: P564PBL8886210<br>1. మంజునాథ ట్రేడర్స్ మరియు ప్రొప్రైటర్ చైతన్యబాబు నివాసం: ఐజి 1 385 హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఒంగోలు ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523001 మరియు ఎంఐజి 1 ఇం.నెం. 384 & 385 ఎం సిడి నెం.35-3-69/370 384 & ఎం సిడి నం. 35-3-69/370/385, ఎస్ నెం. 81, 84, 85, 86, 88, 89, 91 మామిడిపాలెం ఒంగోలు, ఎస్ఆర్ఓ ఆంధ్ర ప్రదేశ్ 523001.<br>2. పావులూరి నాగజ్యోతి తండ్రి శ్రీనివాసరావు పావులూరి<br>3. వివిఎస్ చైతన్యబాబు తండ్రి ప్రభాకర్‌బాబు<br>క్ర.సం. 2&3 చిరునామా: నివాసం: ఎంఐజి 1 385 హౌసింగ్ బోర్డ్ కాలనీ ఒంగోలు ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523001 | ఆంధ్ర ప్రదేశ్- 523001, ఎస్ఆర్ఓ ఒంగోలు, మామిడిపాలెం, ఎంఐజి 1 ఇం.నెం. 384 & 385 ఎ సిడి నం. 35-3-69/370/384 & ఎంసిడి నం. 35-3-69/370/385 ఎస్ నం. 81, 84, 85, 86, 88, 89, 91 మరియు కామన ఏరియా (మొత్తం విస్తీర్ణము 234.66 చ.గ.ల ఏరియాలో)లలో దామాషా వాటాతో పాటు యావదాస్తి. సరిహద్దులు:- ఐటం 1: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఎంఐజి 1 ఇం.నం. 375, ఉత్తరం: ఎంఐజి 1 ఇం.నం. 383, దక్షిణం: ఎంఐజి 1 ఇం.నం. 385, ఐటం 2: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఎంఐజి 1 ఇం.నెం. 374, ఉత్తరం: ఎంఐజి 1 ఇం.నెం. 384, దక్షిణం: ఎంఐజి 1 ఇం.నెం. 386. | 10.01.2025<br>రూ. 57,04,648/- (రూపాయలు యాభై ఏడు లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై ఎనిమిది మాత్రమే)<br>స్వాధీనత తేదీ 25.04.2025 |

తేది: 29-04-2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# తిరుమలలో చెప్పల తిప్పలకు చెక్

- ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పలు భద్రం
- టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి



**తిరుమల,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్‌లో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్‌లో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు. చెప్పులను ఆర్ఎఫ్ఐడి ఉన్న బ్యాగ్ లో వేసి ర్యాక్ నెంబర్ ఆధారంగా స్కాన్ చేసి భద్రపరుస్తారు. భక్తులు దర్శనం అయ్యాక తిరిగి వచ్చి స్లిప్ చూపిస్తే స్కాన్ చేసి కౌంటర్‌లో, ఏ వరుసలో ఏ ర్యాక్‌లో ఆనంబర్ గల చెప్పులు ఉన్నాయో ఈజీగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు సిబ్బంది. అటు భక్తులను, ఇటు టీటీడీ సిబ్బంది నుంచి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 98 శాతం మంది భక్తులు తమ చెప్పులను తిరిగి తీసుకువెళు తున్నా మని చెప్పారు. దీంతో నూతన విధానం విజయవంతంగా అమలవుతోందని, మరో నాలుగు ప్రాంతాలలో తరహాలో చెప్పుల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలిపారు.

# జీవీఎంసీ మేయర్‌గా పీలా ఏకగ్రీవం

**ఎన్నికను బహిష్కరించిన వైసీపీ**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ మేయర్‌గా టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు పేరును జనసేన ప్రతిపాదించగా.. బీజేపీ బలపరిచింది.. పీలా అభ్యర్థిత్వాన్ని ముక్తకంఠంతో ఆమోదించింది కౌన్సిల్.. ఇక, మేయర్ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.. నూతన మేయర్ పీలా శ్రీనివాసరావుతో ప్రమాణం చేయించారు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్.. దీంతో, ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీపై జెండా ఎగరేయాలన్న టీ-డీపీ కల ఎట్టకేలకు నెరవేరింది. ఏడాది కాలపరిమితి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించారు.. మేయర్ అభ్యర్థిగా లీడర్ పీలా శ్రీనివాస్ పేరును టీ-డీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ బీఫార్మ్ ను పీలాకు అందజేశారు నగర పార్టీ అధ్యక్షుడు గండిబాబ్జీ. ఈ రోజు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది.. 98 వార్డులతో వున్న మహా విశాఖ నగర పాలక పీఠం దక్కించుకోవడం రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తాయి. 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి వున్న స్టీల్ సిటీ- పై పట్టు- సాధించాలంటే మేయర్ పీఠం కీలకం. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి విశాఖ కంచుకోటే అయినప్పటికీ స్థానిక సంస్థలపై ఆజిమాయిషీ చేసే ఛాన్స్ లభించలేదు. 2011లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 వార్డులు గెలుచుకుని మేయర్ పీఠం దక్కించుకుంది. నలుగురు ఎమ్మెల్యేల బలం వుండి కూడా టీడీపీ 28 స్థానాలకు పరిమితం అయింది. ఇక, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లోకల్ బాడీస్ నాయకత్వం మార్పు అనివార్యం అయింది. ఆ జాబితాలో జీవీఎంసీ చేరగా అనూహ్యమైన రాజకీయ పరిణామాలు, క్యాంప్ రాజకీయాలు జరిగాయి. వైఎస్సార్సీపీ, కూటమి పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మ్యాజిక్ ఫిగర్ 74 కోసం ఆఖరి నిముషం వరకు ఊగి సలాట కొనసాగడంతో ఫలితం తీవ్ర ఉత్కంఠకు గురిచేసింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె, 6వ వార్డు కార్పోరేటర్ లక్ష్మిా ప్రియాంక ఓటు-తో కూటమి అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగేళ్ల గ్రేటర్ విశాఖ మేయర్ గా పనిచేసిన గొలగాని హరివెంకటకుమారి పదవిని కోల్పోయారు. ఇక, డిప్యూటీ- మేయర్ జియ్యాన్ని శ్రీధర్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ సక్సెస్ చేసింది కూటమి. దీంతో మేయర్, డిప్యూటీ- మేయర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందుగా మేయర్ ఎలక్షన్ జరుగుతుంది. మొదటి నుంచి ప్రచారంలో వున్న పీలాశ్రీనివాస్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఉత్త రాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి దగ్గరకు పీలాను తీసుకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం లభింపజేసుకున్నారు. ఈ రోజు పీలా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకున్నారు.

# కూటమి ఖాతాలో తుని మున్సిపాలిటీ

**ఛైర్‌పర్సన్‌గా నార్ల భువన సుందరి ఎన్నిక**

**కాకినాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఆంధప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలోని పెద్దదైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మొదలు..పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. కూటమి ఖాతాలో పడిపోతు న్నాయి.. ఇప్పుడు కాకినాడ జిల్లా తుని మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది.. ఎన్నికల అధికారి సమక్షంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరిగింది.. ఎన్నికకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిన 17 మంది హాజరు అయ్యారు.. వైసీపీలో ఉన్న 11 మంది కౌన్సిలర్లు ఎన్నికకు దూరంగా ఉన్నారు.. దీంతో, ఛైర్‌పర్సన్ గా నార్ల భువన సుందరిని, వైస్ ఛైర్మన్ గా ఆచంట సురేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సభ్యులు.. ఎన్నిక అనంతరం ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు.. ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో బాధ్యతలు చేపట్టిన ఛైర్మన్ భువన సుందరి, వైస్ ఛైర్మన్ ఆచంట సురేష్.. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి కౌన్సిలర్లు టీ-డీపీలో చేరారని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి లక్ష్యం అని.. ఛైర్మన్ ఆధ్వర్యంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి అభివృద్ధి దిశగా కృషి చేస్తామని అన్నారు తుని ఎమ్మెల్యే యనమల దివ్య.

## నూతన తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాఘవరెడ్డి




**ఆళ్లపల్లి ఏప్రిల్ 28 నినాదం న్యూస్ :** ఆళ్లపల్లి నూతన తాసిల్దారుగా వి.రాఘవరెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీక రిం చారు. ఆయన బదిలీల్లో భాగంగా మణుగూరు తాసిల్దార్ కార్యాలయం నుంచి ఆళ్లపల్లి వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తాసిల్దార్ వి.వి శకుంతల కొత్తగూడెం ఆర్డీవో ఆఫీస్ బదిలీ అయ్యారు.ఈ సందర్భం గా నూతన తాసిల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ ఆళ్లపల్లి మండల ప్రజల సమస్యలపై భూ భారతి, సర్టిఫికెట్స్ విషయంలో నిరంతరం మా వంతు ఛాయా శక్తుల కృషి చేస్తామని తెలిపారు.

## ఆర్మూర్ బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు చారికి సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** బీసీ కుల సంఘాల జేఏసీ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన నర్సింహాచారిని ఆర్మూర్ ఈ.ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్,ఫౌండేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలోఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్,గంగామోహన్ చక్రూ ,రాంప్రసాద్ ,రామచందర్ ,నూకల శేఖర్ , శ్రీకాంత్ గౌడ్,రమణ ఎలక్ట్రికల్ , క్రాంతి,పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై పట్టివేత



**కోదాడ(అనంతగిరి),ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పై అనంతగిరి మండల పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... ఆదివారం, సోమవారం ఉదయం సమయంలో జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన నెమ్మది జక్కయ్య, సనగల వెంకటేశ, లింగబోయిన రమేష్ బాలంత గణేష్, పొత్తుల శేఖర్, బొమ్మన పైన ఉపేందర్, నడికోప్పుల వీరబాబు లు ఎటువంటి అనుమతి లేకుండా దొంగతనంగా ట్రాక్టర్లలో ఇసుకను తరీలుస్తుండగా అనంతగిరి మండలం గ్రామ శివారులో పట్టుపడిచేసి 3 ట్రాక్టర్ల పై ఓనర్లపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**సీఐ. చరమంద రాజు**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 28 ( నినాదం న్యూస్ ):** హుజూర్ నగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల రౌడీ షీటర్లకు ప్రజా పోలీస్ భరోసాలో భాంగంగా ఈ రోజు గ్రామ పోలీస్ అధికారుల ద్వారా వివిద పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ లను పిలిపించి, రాబోయే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ ఎన్నికలలో ఎలాంటి నేరాలు చేయకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని, గ్రామమలలో, పట్టణాలలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించరాదని ఈ సందర్భంగా సీఐ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య, పాలకవీడు ఎస్సై లక్ష్మీ నరసయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సంతకంపై ఏఈవో తహసీల్దారు ఫిర్యాదు

**కోదాడ (అనంతగిరి),ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** :తన అనుమతి లేకుండా సంతకం దిద్దారని మండలానికి చెందిన ఏఈవో మహేశ్వరి సోమవారం తహసీల్దార్ హిమబిందుకు ఫిర్యాదు చేశారు. శాంతినగర్ గ్రామంలో ఐకేపీ కేంద్రం నిర్వాహకులు, దాన్యం విక్రయించే సమయంలో ఇద్దరు రైతులకు తగిన పట్టీలు ఇవ్వగా, వాటి కింద ఉండే అచ్చు కాగితాలపై సంతకాలు చేశారు ఆమె ఫిర్యాదులో. ఆనంతరం ఐకేపీ నిర్వాహకులను తహసీల్దార్ మందలించినట్లు తెలిసింది.

### క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సిఐ

**చేవెళ్ల ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జిపి విలేజ్ ప్రీమియర్ లీగల్ సీజన్ - వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్( బిట్టు), హరీష్ రెడ్డిలను వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు పాపిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నందు, శివకుమార్, రాజు, శ్రీనివాస్, మల్లేష్, ప్రతాప్, వెంకటేష్, మోహన్, శ్రీధర్, రవి పాల్గొన్నారు.

# అన్వేషిత హర్రర్ మూవీ చిత్రీకరణ షూటింగ్ ప్రారంభం



**మణుగూరు ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్వేషిత హర్రర్ మూవీ చిత్రీకరణ షూటింగ్ త్వరలో ప్రారంభం అవుతుందని చిత్ర దర్శకులు నిర్మాతలు పేర్కొన్నారు. సోమవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు పేర్కొంటూ. క్లాస్ బోర్డ్ ఫిలిమ్స్ స్టుడియో బ్యానర్ పై అభిరామ్ మూవీస్ సమర్పణలో, నిర్మించిన హర్రర్ ఎంటర్టైన్మెంట్ తో కూడిన అన్వేషణ చిత్రంలో నటించుటకు నూతన నటీనటులకు ఆహ్వానం పలుకుతున్నట్లు చిత్రం యూనిట్ ప్రకటనలో పేర్కొంది. చిత్రాన్ని కొత్త తరహాలో పుంతలు తొక్కించేందుకు నూతన నటినటుల కోసం ప్రత్యేక ఆహ్వానం కోసం మే 1 .2 తేదీలలో మణుగూరు వాసవి గార్డెన్స్ హోటల్లో ఆడియన్స్ సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు నూతన దర్శకురాలు శివాని తెలిపారు. ఆడియన్స్‌లో పాల్గొను నటీనటులు పూర్తి బయోడేటా తో పాటు రెండు ఫుల్ సైజు ఫొటోలతో హాజరు కావాలని చిత్ర యూనిట్ పేర్కొంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని సెలెక్షన్‌లో అందరు విధిగా పాల్గొనాలని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశానికి సద్వినియోగం చేసుకునే నూతన నైటీనట్లకు సదవకాశం కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రొడ్యూసర్లు శివశంకర్ కుమార్ మిట్టపల్లి గురజాల గోపి కెమెరామెన్ కుమార్ పోస్ట్ ప్రొడక్షన్ ధీరజ్ ఆర్ట్స్ కథ స్క్రీన్ ప్లే మాటలు అజయ్ సంగీతం వి ఆర్ రావు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ చిత్ర యూనిట్ ని కొత్తగూడెం మణుగూరు భద్రాచలం పరిసర ప్రాంతాల్లో 25 రోజుల సింగిల్ షెడ్యూల్లో సినిమా సిత్రీకరణ పూర్తి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సినిమాకి స్థానిక టాలెంట్ను ప్రోత్సహించాలని లక్ష్యంతో ఖమ్మం జిల్లా పరిధిలోని నటనకు ఆసక్తి ఉన్న కొత్తవారిని ఎంపిక చేయుచున్నామని ఆమె తెలిపారు. ఆసక్తిగల యువతీ యువకులు పూర్తి బయోడేటాతో మే రెండో తారీఖున సెలక్షన్ కమిటీలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

# కర్రెగుట్ట నుండి పోలీసు బలగాలను ఉపసంహరించాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో కమ్యూనిస్టు పార్టీల నాయకులు**




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** కర్రె గుట్ట నుండి పోలీసు బలగాలను ఉపసంహరించాలని, ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని,కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కమ్యూనిస్టు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని కోట గల్లీలోనీ నీలం రామచంద్రయ్య భవన్ లో కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు,సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ సిపిఐ జిల్లా నాయకులు ఓమయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసి,రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తూ దేశ ప్రజలపై యుద్ధం చేస్తుందని వారన్నారు. తెలంగాణ చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో కర్రెగుట్ట వద్ద పోలీస్ సైన్యాలను దించి మావోయిస్టుల పేరుతో ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి గ్రామాల నుండి తరలించే లక్ష్యంగా పనిచేస్తుందని వారు ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రకృతి సంపద ఖనిజ సంపదపై కార్పొరేట్ అధిపతులు అంబానీ ,ఆదాని,మల్టీ నేషనల్ కంపెనీలు కన్నేసి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తున్నారని వారన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి,ప్రజల దృష్టిని మరల్చడానికి అనేక కుయుక్తులు పన్నుతుందని వారు తెలిపారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగ వేలం వేయడానికి నాలుగు లేబర్ కోడ్లచట్టం పేరుతో మరణ శాసనం విధిస్తోందని వారన్నారు. అన్నదాత రైతన్నను కూలీలుగా మార్చే కుట్రలో భాగంగా భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కించడానికి వ్యవసాయ వ్యతిరేక 3 నల్ల చట్టాలను మోడీ సర్కార్ తెచ్చిందని,రైతాంగా ప్రతిఘటనతో తాత్కాలికంగా వెనక్కి తగ్గిందని వారు తెలిపారు. కర్రెగుట్ట నుండి పోలీసు బలగాలను వెంటనే ఉపసంహరించుకొని, శాంతి చర్చలకు ముందుకు రావాలని వారు భారత ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వేల్పూర్ భూమయ్య ,దాసు,సిపిఎం శ్రీనివాస్, మాస్ లైన్ నాయకులు సుధాకర్,సిపిఐ నాయకులు విటల్ గౌడ్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం దాడి హేయమైన చర్య : బేడ బుడగ జంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేణు

**కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ**



**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్ ):** పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిలో కాశ్మీర్ లో మరణించిన వారి ఆత్మశాంతించాలని జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా వద్ద బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి యుతంగా ర్యాలీ నిర్వహించారు.. కాశ్మీర్ లోని పహల్గంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు హిం దువా ముస్లిమ్స్ అని మరి అడిగి 27 మందిని అతి దారుణంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాశ్మీరు అందాలు చూడడానికి టూరిస్టులు వివిధ దేశాల నుండి రాష్ట్రాల నుండి ఆ ప్రాంతానికి వస్తారని తెలిసి ఆ ప్రాంతంలో భద్రత ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేశారు.. పాకిస్తాన్‌కు దెబ్బ మీద దెబ్బ తీసి ఇండియా పవర్ ఏంటో చూపాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా రాజ కీయ పార్టీలు తమకు అధికారం కొరకు ఇండియాలో నివసిస్తున్న వారి మధ్య మత సమస్యలు సృష్టిస్తూ కుల సమస్యలు సృష్టిస్తూ పార్టీలు చేస్తున్న తీరు బాగాలేదని అన్నారు. ఇం డియాలో ముస్లిం సోదరులు హిందూ సోదరులు అందరం ప్రేమ ఆప్యాయతలతో బ్రతుకుతుంటే పాకిస్తాన్ ఉగ్రవాదులు ఉరువలేక మన ఐక్యతని దెబ్బతీయడానికి మనల్ని వేరు పరచడానికి, హిం దూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి పాకిస్తాన్ చేస్తున్న కుట్రాలను తిప్పికొట్టాల్సిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానరాశి జాన్ తూర్పాటి పోచాలు తూ ర్పాటి మారయ్య తూర్పాటి జంపయ్య తూర్పాటి శంకర్ సమ్మయ్య రవి సాంబయ్య పాపారావు పర్వతం కనకయ్య పర్వతం రాజేష్ రావుల సమ్మ య్య రేవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**-ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ**




**చేవెళ్ల ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని.ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అనెక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర మండల ప్రధాన కార్యదర్శి డప్పు శివయ్య అధ్యక్షతన 139వ మే డేకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ హాజరై మే డేకు సంబంధించిన గోడ పత్రికను కార్మికులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడు మొదలు పెట్టారని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోట్లుగా చేటు కార్మికులకు తీవ్రమైన అన్యాయాన్ని చేశాడు అని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని 139వ మే దేను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజును మేడేగా జరుపుకుంటామని ఇది కార్మికుల పండుగ అని నాలుగు కోట్లు అమల్లోకి రావడం వల్ల 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానము కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చిందని దీనివల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో గ్లాస్ కంపెనీ కార్మికులు పురుషోత్తం శేఖర్ ఇంద్రారెడ్డి నరసింహులు ఐలయ్య లింగం గౌడ్ సురేష్ రమేష్ శ్రీకాంత్ అభి తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌కు కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే తరువాయి..

**సభలో పార్టీ సిద్ధాంతాలు ఎక్కడ?**
**అమరవీరుల జ్ఞాపకాలు ఎక్కడ?**
**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి.**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదంన్యూస్ )** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ రజి తోత్సవ వేడుకల వేదికపై కేసిఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడు తప్ప పార్టీ సిద్దాణతాలు లేవు, అమరవీరుల త్యాగలు గుర్తుకు రాలేదని టీ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుకొని సమావేశానికి వచ్చిన ప్రజలకు, తోటి రాజకీయ నాయకులకు, పోలీసు యంత్రాంగాన్ని, ఏమాత్రం మర్యాదలు ఇవ్వకుండా సభను నడిపిన తీరు చూస్తుంటే కెసిఆర్ ఇంకా మన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాడని పిచ్చి భ్రమలో ఉన్నట్టుగా భావిస్తూ ఒంటెద్దు పోకడకు వెళ్ళినట్టుగా అనిపిస్తుందని విమర్శించారు. కెసిఆర్ వరంగల్ సభను నిర్వహించిన తీరు చూస్తుంటే వారి పార్టీ రజిత్రోత్సవ సభలా ఏమాత్రం కనిపించలేదన్నారు. ఎల్లప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీని విమర్శించదానికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలా ఉన్నదని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళల గురించి ఏనాడు ఆలోచించలేదు. కెసిఆర్ తన క్యాబినెట్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో విఫలమైన కేసీఆర్ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయాన్ని కలిపిస్తే ఓర్వలేక పోతున్నాడని పున్నారెడ్డి కేసిఆర్ తీరును తీవ్రంగా తప్పు పట్టారు.

# ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్‌గా వెంకటయ్య ఏకగ్రీవ ఎన్నిక

**- ముదిరాజులను డి నుండి ఏ లో చేర్చాలి**



**కోడంగల్ ,ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా బి. వెంకటయ్య ను ఆసంఘం నాయకులు ఎన్నుకున్నారు, శనివారం దౌల్తాబాద్ మండలంలోని చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ముదిరాజ్ ల సమావేశంలో ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కమిటీ సభ్యులుగా హస్నాబాద్ గ్రామానికి చెందిన బి. శ్రీనివాస్ ఆనంద్, దౌల్తాబాద్ కు చెందిన తోక ఆశప్ప, మాటూరుకు చెందిన హనుమంత్, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వి.గోపాల్, మద్దూర్ కు చెందిన మాజీ ఎంపీటీసీ నారాయణ, పల్లెర్ల గ్రామానికి చెందిన నెల్లి రాములు,తుంకిమెట్లకు చెందిన తిరుపతయ్య, బోంరాస్ పేట్ కు చెందిన జయకృష్ణ, కోస్గి గ్రామానికి చెందిన తుడుం శ్రీనివాస్, ముసిరీఫా గ్రామానికి చెందిన సాయి, లగ చర్ల గ్రామానికి చెందిన అంజయ్య, సిరిమణి వెంకటయ్య, బోనేడు గ్రామానికి చెందిన కావలి సాయిలు, నిడిచింత గ్రామానికి చెందిన శివకుమార్, వీరారం తిరుపతి, గుండాల గ్రామానికి చెందిన కృష్ణయ్య, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన పద్మ, కొడంగల్ కు చెందిన తలారి శేఖర్, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కుంద్రు నరసింహులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా కన్వీనర్ గా ఎన్నికైన బి. వెంకటయ్య మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ముదిరాజుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు, ముదిరాజ్ కన్వీనర్ గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు, నాపై నమ్మకంతో ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు. బీసీ డి నుండి బీసీ ఏ లో ముదిరాజులు కలపాలని అన్నారు, మే నెలలో కోడంగల్ లో పెద్ద ఎత్తున ముదిరాజుల సభ నిర్వహిస్తామని తెలిపారు.

## యువత పెడద్రోవ పట్టకుండా చెడు అలవాట్లకు బానిస కావొద్దు

**- ఇల్లందు డిఎస్పి చంద్రబాను**



**ఆళ్లపల్లి ఏప్రిల్ 28 నినాదం న్యూస్ :** గొత్తికోయ యువత పెడద్రోవ పట్టకుండా చెడు అలవాట్లకు, గంజాయి మత్తు పదార్థాలకు బానిస కావొద్దని వాటికి దూరంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాను అన్నారు. వారు సోమవారం మండల పరిధిలోని మారుమూల ఏజెన్సీ అటవీ ప్రాంతమైన బూసరాయి గ్రామాన్ని సందర్శించి గొత్తికోయ గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులు స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజానీకానికి సైతం పోలీసులు అండగా ఉంటారని, కొత్త వ్యక్తులు ఎవరైనా మీ గ్రామాలలో తారాసపడితే వెంటనే స్థానిక పోలీస్ శాఖ సమాచారం ఇవ్వాలని కోరారు. తదనంతరం చిన్నారులకు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవుల్లో సమ్మర్ క్యాంపు, కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్‌కు ఎఐఎస్ఏ ఆధ్వర్యంలో వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** విద్యా సంవత్సరం ముగిసి వేసవి తీవ్రత దృశ్య రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సమ్మర్ హాలిడేస్ ప్రకటిస్తే నిబంధనలు పాటించకుండా నగరంలో నిషిత, విశ్వోదయ, హెచ్ పీఎస్ ప్రైవేటు పాఠశాలలు సమ్మర్ క్యాంప్‌లు, కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఏ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎలాంటి అను మతులు లేకుండా పాఠశాలల్లో కోచింగ్ సెంటర్లు అడ్వాన్స్ టెన్త్ అంటూ ఐఐటి,జెఈఈ, నీట్ అంటూ విద్యార్థుల వద్ద నుంచి లక్షలలో ఫీజులు వసూలు చేస్తూ కనీస విద్యార్హత ఉందో లేదో తెలియకుండా ఎలాంటి అనుభవం లేకుండా విద్యాన బోధన చేస్తూ లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ప్రెసిడెన్సి ( ఆరవలి ),శ్రీ చైతన్య సీ బి ఎస్ సి పాఠశాల అం టూ భవనం నిర్మాణ దశలో ఉండగానే ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ అడ్మిషన్లకు పాల్పడు తూ విద్యార్థులను మోసం చేస్తున్నాయని వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల,జిల్లా నాయకులు నికిత,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



**దమ్మపేట, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిశీలించి పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు అందించారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల నాటి పూసుకుంట గిరిజనుల కల నెరవేర్చిన మంత్రి తుమ్మల

**నేడు మూడు బ్రిడ్జిలు ప్రారంభోత్సవాలు**

**పదవులు శాశ్వతం కాదు అభివృద్ధి శాశ్వతం మంత్రి తుమ్మల**



**దమ్మపేట, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామం అయిన పూసుకుంట, కట్కూరు ఆదివాసి కొండరెడ్ల ఎన్నో ఏళ్ల నాటి కల నేడు నెరవేరనుంది. 8 ఏళ్ల క్రితం బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తుమ్మల నాగేశ్వర రావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయా గ్రామాల మూడు వాగుల వంతెన నిర్మాణం పనులు పై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు తన అనుచరులతో పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో గతంలో ఆ గ్రామానికి వెళ్లిన మంత్రి తుమ్మల ఉగాది పండుగ కల్లా వీటిని పూర్తి చేస్తానని గిరిజన కొండ రెడ్లకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ మూడు బ్రిడ్జిల పనులను పూర్తిచేసి నేడు ప్రారంభించనున్నారు. అత్యవసర సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా కొండరెడ్లు దమ్మపేటకు చేరుకునే అవకాశం లభిస్తుందని బ్రిడ్జిలు ప్రారంభోత్సవం చేయడం పై పూసుకుంట, కట్కూరు కొండ రెడ్ల ఆనందానికి అవధులు లేవు. పదవులు శాశ్వతం కాదు చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయని ఆయా గ్రామాల్లోని ప్రజలు తుమ్మలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించండి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** పశువులకు ఉచితంగా గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని గోపాల్ పేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఈనెల 29, 30,1 తేదీల్లో మూడు రోజులపాటు గోపాల్ పేట మండల కేంద్రంలో ఉదయం 8 గంటల నుండి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రెండు టీములుగా ఏర్పడి టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు. కావున గోపాల్ పేట గ్రామ పాడి రైతులందరూ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో పాల్గొని పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. రైతులు స్పందించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మరిపెడ మాకుల ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు



**దోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి (భావ్ సింగ్ భావ్ ) జాతర భక్తుల సందడితో ఎంతో అంగరంగ వైభవంగా సాగింది. దేవాదాయ ఇన్స్పెక్టర్ ఆర్.సమత ఆధ్వర్యంలో సోమవారం రోజున మాకుల హుండీ ని ఆర్య వైశ్యుల లెక్కించగా 2,88,543 రూపాయలు వచ్చిందని తెలిపారు... ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్,ఆలయ చైర్మన్ జగన్నాథ చార్యులు,గ్రామ పెద్దలు రంగా రెడ్డి,బచ్చి రెడ్డి,బోడ రమేష్ నాయక్,ఆలయ అర్చకులు,ఆలయ ఉద్యోగులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# రావుస్ కళాశాల విద్యార్థులను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని 'రావుస్' కళాశాలలో రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సోమవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ విద్యాపరంగా పేరు ఉన్న వనపర్తి లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధిస్తున్నారని చెప్పారు. 10వ తరగతి పాసైన విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని, కార్పొరేట్ కళాశాలల ప్రచారాన్ని నమ్మి లక్షల డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలల్లో పిల్లలను చేర్పించవద్దని సూచించారు. లక్షల ఖర్చుపెట్టి కార్పొరేట్ కళాశాలకు పంపుతున్న విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని, హాస్టల్లో ఉండే విద్యార్థులు చెడిపోతున్నారని, వనపర్తిలో చదివించి వారి భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు. మన పిల్లల భవిష్యత్తును కాపాడుతూ వనపర్తి జిల్లాను విద్యలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు గౌనికాడి యాదయ్య, శివకుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్య సభ్యులు, పాల్గొన్నారు.

# అక్షర ఫౌండేషన్ వేసవి క్యాంపు



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** అక్షర ఫౌండేషన్ , ఎస్ కే ఆర్ కన్స్ట్రక్షన్ సూర్యాపేట సుధాకర్ పివిసి ప్రొడక్ట్స్ సౌజన్యంతో ఏప్రిల్ 30 నుండి 30 వరకు 4 వ తరగతి నుండి ఇంటర్ విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని వివిధ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ నిర్వహించనున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేసవి శిబిరంలో మ్యాథ్స్ ,ఓరియంటేషన్ స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ అండ్ రైటింగ్, కరాటే కంప్యూటర్ ధ్యానం ,యోగా డాన్స్ ,వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7036 259922 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, దుర్గం కాళిదాసు, సమ్మర్ క్యాంప్ కన్వీనర్ బత్తుల ఉపేందర్ ,సుభాష్ చంద్రబోస్, వెంకన్న, బాషా ,తిరుమల రెడ్డి కందాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయం

- పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి





**మహాదేవపూర్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** రైతుల శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయమని మహదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం దేశంలో సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని రైతులకు అన్ని రకాల సేవలు సహకార సంఘాల ద్వారా అందిస్తున్నామని వివరించారు. సహకార సంఘాలు అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సంఘాల ద్వారా రైతులు ఎంతో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కల్లాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో చీర్ల డైరెక్టర్ తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మాజీ పిఏస్సిఎస్ చైర్మన్ ఎలమంద్ర వామన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కటకం అశోక్, సీఈవో రాజబాపు, శేషు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణానికి చెందిన డి.మహేష్ 17-03-2025 న గుండెపోటుతో మృతి చెందాడు. మహేష్ కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నందున టెన్త్ క్లాస్ 1990-91 బ్యాచ్ కి చెందిన స్నేహితులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. తమ స్నేహితుడు దురదృష్టవశాత్తు గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని భావించిన తోటి స్నేహితులు మానవత దృక్పథంతో స్పందించి రూ.1,51, 500 జమ చేశారు. ఈ డబ్బులను ఒక్కొక్క ఆడపిల్ల పేరు మీద రూ.50 వేల చొప్పున పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు. సోమవారం ఆ డిపాజిట్ కు సంబంధించిన పాస్ బుక్కులను భార్య డి. అనిత, ముగ్గురు పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ స్నేహితులు ఆర్. వెంకటేష్, కే. శ్రీనివాస్, ఎస్. సిద్దు, డి. కిషోర్, చందు, మోహన్ సాగర్, ఉప్పాల భాస్కర్, వెంకటరమణ, జగదీశ్ రెడ్డి, అంజి, జీలాని, ఆంజనేయులు, మహేష్ ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

- భూ యజమానులకు భూధార్‌కార్డులు
- కలెక్టర్ రాహుల్ శర్మ





**మహాదేవపూర్ ఏప్రిల్ 28, (నినాదం న్యూస్):** భూభారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించబడతాయని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని భూభారతి నూతన చట్టం మరియు ధరణిలోని వ్యత్యాసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన ధరణి స్థానంలో నూతన చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాల్లో రైతులు మేధావులు సూచనలు పరిగణలోకి తీసుకొని పటిష్టమైన చట్టాన్ని అమలు లోకి తెచ్చినట్టు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ చట్టం చేసేందుకు ప్రభుత్వం రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రైతుల మేధావుల ప్రజల సలహాలు తీసుకొని భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని అన్నారు. గతంలో ఉన్న ధరణి చట్టంలో ఏదైనా పొరపాటు జరిగితే సరి చేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఈ చట్టంతో ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా అయిందని ఈ చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. భూభారత్ చట్టంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రీపాల్, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ,పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి తో పాటు పలువురు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం





- ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్
- దామెర, చింతలపల్లె, వీరనా రాయనాపూర్, బావుపేట గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకస్థాపన

**ఎల్కతుర్తి: ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** ఎల్కతుర్తి మండలంలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. రైతులు ఈ చట్టానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. పలువురు రైతులు ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న ఇబ్బందులు, భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా లభించనున్న పరిష్కారం గురించి సభా వేదిక వద్ద మంత్రుల సమక్షంలో వివరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు.

భూభారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ, కో ఆపరేటివ్, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులతో ధాన్యం తరలింపు పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లు ఎన్ని, మిల్లులకు, గోదాములకు తరలించింది ఎన్ని, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్ కావాల్సినవి ఎన్ని అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు పడుతున్నందున రైతులు ఇబ్బందులు పడకుండా రవాణా కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు లారీలు పంపించాలని, అలసత్వం చేసే కాంట్రాక్టర్ల అనుమతి రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. గోపాల్ పేట, పెద్ద మందడి, పొల్కేపాడు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తరలించేందుకు సిద్ధంగా ఉందని, వడ్లు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మిల్లుకు, గోదాముకు సన్న వడ్లు, దొడ్డు వడ్లు 60:40 నిష్పత్తిలో పంపించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి బి. రాణి, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తిచేయాలి

- అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి
- కలెక్టర్ దివాకర టి ఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కేటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్క దాడిలో బాలుడికి తీవ్రగాయాలు

- ఒకేరోజు పట్టణంలో పలువురుపై దాడి చేసిన వీధికుక్క




**కోదాడ( అనంతగిరి),ఏప్రిల్ 28 నినాదం న్యూస్:** ఇంటి లోపల వరండాలో ఆడుకుంటున్న మూడు సంవత్సరాల బాలుడు పై కుక్క దాడి చేసి కరిచింది. ఈ సంఘటన సోమవారం కోదాడ పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్ లో చోటు చేసుకుంది. ఖమ్మం క్రాస్ రోడ్ లో 18 వ వార్డులో నివాసముంటున్న కొండపల్లి రవి కుమారుడు కొండపల్లి వర్షిత్ ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నాడు. అకస్మాత్తుగా గేటు కింద నుండి వచ్చిన కుక్క బాలుడు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో తల్లిదండ్రులలో హుటాహుటిన కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారిని తీసుకెళ్లారు. ఇదే కుక్క గణేష్ నగర్ తిలక్ నగర్ ఖమ్మం క్రాస్ రోడ్ లోని పలువురు పై ఒకేరోజు దాడి చేసినట్లుగా సమాచారం. కుక్కలు విపరీతంగా రోడ్లపై తిరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు వాటినీ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇటీవల కుక్క దాడిలో రాష్ట్రవ్యాప్తంగా అనేక మరణాలు నమోదు అవుతున్నాయి. అయినా అధికారులు మొద్దు నిద్ర వేయడం లేదని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**త్రిపురవరం గ్రామంలో..**

అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో వీధి కుక్క దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. త్రిపురవరం గ్రామానికి చెందిన రాయబారపు సువార్త మనవడు, మనవరాలను వీధి కుక్క దారుణంగా కరిచింది. ముఖంపై, కాలు చేయి పోయి దాడి చేసింది. అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ఆరుబయట ఆడుకుంట నేపథ్యంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని వైద్యులు సూచిస్తున్నారు. కుక్కలు గాయపరిచినట్లయితే వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాలని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్యువల్ డే వేడుకలు



**మల్హర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం మల్లారం, అంగన్వాడి సెంటర్లో ఈసిసిఈ డే కార్యక్రమం చేయడం జరిగింది. అంగన్వాడి సెంటర్లో, పిల్లలు ఆటపాటలతో విద్య నేర్చుకోవటం, గురించి మాట్లాడం జరిగింది .అంగన్వాడీలో ఆరోగ్యంతో పాటు మెరుగైన చదువు కూడా అందించడం జరుగుతుందని, ఐసిడిఎస్ సూపర్ వైజర్, భాగ్యలక్ష్మి,చెప్పడం జరిగింది .ఇందులో పిల్లల తల్లిదండ్రులు,వారి పిల్లలు పాడే పాటలకు చేసే నృత్యాలకు వారికి అంతులేని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారి పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించడం చాలా సంతోషకరమని చెప్పడం జరిగింది. అంగన్వాడి టీచర్స్, పిల్లలకు కథలు ఆటలు పాటలు ఎల్ కె జి యూకేజీ బుక్స్ యూనిఫామ్, అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది. ఇందులో అంగన్వాడీ టీచర్స్ గడ్డం పద్మ, కోరుకంటి రుద్రమదేవి, తుల కాంతమ్మ , హెల్పర్స్, హారిక, గొట్టం మల్లమ్మ ,తల్లిదండ్రులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- ఎస్పీ కిరణ్ ఖరే






**మహదేవపూర్ ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర గృహత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని యువత చెడు వ్యసనాలకు, సంఘ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మావోయిస్టుల మాయమాటలు నమ్మి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ టోర్నమెంట్ లో మహారాష్ట్ర గడ్చిరోలి, చతిస్గడ్ బీజాపూర్, తెలంగాణలోని భూపాల్ పల్లి ములుగు జిల్లాల నుండి 105 వాలీబాల్ టీంలు పాల్గొన్నాయని తెలిపారు. అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ కాటారం సిఐలు రామచంద్రరావు నాగార్జున రావు, పలిమెల మహాదేవపూర్ కాళేశ్వరం కాటారం మహా ముత్తారం ఎస్సైలురమేష్, పవన్ కుమార్, తమాషా రెడ్డి మహేందర్ నరేష్ శ్రీనివాస్ తో పాటు వాలీబాల్ క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ళు వాటర్ బాటిల్స్ పంపిణీ



**నేరేడుచర్ల, ఏప్రిల్28(నినాదం న్యూస్):** నేరేడుచర్ల వాసవి,వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందికి గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో చలువ కళ్ళజోళ్లను,స్థానిక శ్రీ సాయి స్టీల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని ఐత శంభు లింగం సహకారంతో వాటర్ బాటిల్స్ ను అందజేశారు.ఎస్ ఐ రవీందర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గవర్నర్ విజయలక్ష్మి మాట్లాడుతూ...ప్రస్తుత వేసవి కాలంలో విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎండ తీవ్రతతో,దాహంతో ఇబ్బందులు ఎదుర్కొంటారని వీటి నుండి కొంత మేరకు ఉపశమనం పొందడానికి కళ్ళజోళ్ళు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి,ఐఇసి అధికారులు పవిత్రం శ్రీనివాస్,రేణిగుంట్ల శ్రీనివాస్,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల విద్యాసాగర్,జిల్లా ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు,జిల్లా సాంప్రదాయాల ఇంచార్జ్ వీరవల్లి శ్రీలత,కోటేశ్వరరావు,రీజియన్ చైర్మన్ వెచ్చ సతీష్,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐతకృష్ణ సుమంత్,వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి,మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్, గంధం అశోక్,పోలీస్ సిబ్బంది లక్ష్మయ్య, వీరాంజనేయులు,మండవ వెంకన్న,జ్యోతి,స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో..
# త్వరితన్యాయం కోసం చర్యలు తీసుకోండి

- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నాం
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్28(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాలపై దాడులు, వివక్షలకు సంబంధించిన కేసుల పరిణామాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసులను వేగంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి, వీలైనంత త్వరగా విచారణ పూర్తిచేసి న్యాయం అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం (అట్రాసిటీస్ యాక్ట్) కింద నమోదైన ప్రతి కేసు పట్ల కూడా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ తమ కమిషనరేట్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణను వేగవంతం చేయడం ద్వారా అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. న్యాయ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, డిసిపిఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, యాదాద్రి అక్షాన్స్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అన్ని జోన్ల లాండ్ ఆర్డర్ ఏసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130-సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నగర్‌లో సుమారు 2.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో ప్రోత్సహించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణం ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు.క్రీడలు మానసికోల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషా చారి, దుర్గా రావు, శివాజీ, భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, నర్సింగ్ రావు, శ్యామ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, పద్మ, అనిల్, శ్రీదేవి, సరిత, ఉమా, స్వర్ణ, ఎస్.ఆర్.నాయక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సదానంద చారి, ప్రభాకర్, జనప్రియ భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టండి

- ఉన్నతాధికారులకు కార్పొరేటర్ రావుల శేషగిరి వినతిపత్రం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** గాజులరామారం డివిజన్ లో గత రెండు మాసాల నుండి ప్రజలకు కావలసిన తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని హెచ్ ఎం డబ్ల్యు ఎస్, ఎస్ బి ఖైరతాబాద్ జలమండలి ప్రధాన కార్యాలయంలో అశోక్ రెడ్డి ని బిజెపి నాయకులు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కలిసి వేసవిలో నీటి నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు రోజు తప్పి రోజు గోదావరి జిల్లాలు సరఫరా చేసేటట్లు ప్రణాళిక చెయ్యాలని కోరారు. గాజులరామారం డివిజన్ లోని మోడీ బిల్డర్స్, ఒక్షిత్ ఎంక్లేవ్, బాలాజీ లేఔట్ లో డ్రైనేజీ పనులు పెండింగ్ ఉన్నందున డ్రైనేజీ పనులు పూర్తి చేయుటకు కావలసిన నిధులు మంజూరు చేయించాలని జలమండలి ఎండికి వివరించారు. ఐడిపిఎల్ ప్రజావాణిలో కూడా అధికారులను కాలనీ వాసులతో కలిసి నీటి సమస్యపై, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, ఏప్రిల్ 28 ( నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ కాలనీలో శ్రీ విజయ గణపతి స్వామి వారి 29వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు, కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని బీజేపీ ధర్నా



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సానిటేషన్ సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.బాచుపల్లి మండల అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ వేతనాలు రాక ఖర్చులకి ఇబ్బంది పడుతున్న కార్మికులకు అండగా ఉంటామని చెప్పారు.ఈ రోజు సాయంత్రం వరకు కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు,కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్ బిజెపి నాయకులు సురేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైంది




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని సమాజంలోని ప్రతి వర్గం వారు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని హిందూ జాగృతి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం లింగంపల్లి హిందూ జాగృతి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి, చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి, పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా మూడు చోట్ల నుండి శాంతి ర్యాలీలు ప్రారంభమై బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. ఈ శాంతి ర్యాలీలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి, పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతిపై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తేల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో మనకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, చిట్కుల్, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో తాగునీటి సరఫరా అంశంలో నెలకొన్న ఇబ్బందులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి.. ప్రజలకు మంచినీటిని అందించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ముత్తంగి, ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో చేపడుతున్న పనుల మూలంగా తాగునీటి పైప్లైన్లు పగిలిపోవడం మూలంగా ప్రజలకు మంచినీటి సరఫరా అంశంలో ఇబ్బందులు తలెత్తయని అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవికాలం కావడంతో ప్రజలు మంచినీటి అంశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సరఫరాను ప్రారంభించాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ స్థానిక అధికారులు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని కోరారు. రామేశ్వరం బండ గ్రామ పరిధిలోని వీకర్ సెక్షన్, ఇంద్రపురి కాలనీలలో జనాభాకు అనుగుణంగా మంచినీరు రావడంలేదని.. వెంటనే సరఫరాను పెంచాలని ఆదేశించారు. దీంతోపాటు ఇంద్రేశం సత్యసాయి వాటర్ పంప్ హౌస్ సమీపంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఇ రఘువీర్, ఈ ఈ విజయలక్ష్మి, డిఈలు సుచరిత, శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పఠనాశక్తి వల్లే మహిళల సాధికారత



- యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్

**జవహర్‌నగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** పుస్తకాల పఠనా శక్తి వల్లనే మహిళలు సాధికారికత సాధించవచ్చునని యూఎస్ కాన్సలేట్ జనరల్ లారెన్స్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవా భారతి మహిళ శిక్షణ కేంద్రంలో ఆకర్షణ సతీష్ 21వ లైబ్రరీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ చెందిన యు.ఎస్ కాన్సులేట్ జనరల్ శ్రీమతి జెన్నిఫర్ లారెన్స్ హాజరయ్యారు. ఆమె ఈ లైబ్రరీ కేంద్రంలో మహిళలతో మాట్లాడుతూ పఠనా సంస్కృతిని, సారూప్యతను వ్యాప్తి చేయడంలో సతీష్ ఓపెన్ లైబ్రరీ వ్యవస్థాపకురాలు ఆకర్షణ చేసిన అద్భుతమైన ప్రయత్నాలను ప్రశంసించారు. ఆమె మాట్లాడుతూ ప్రధానంగా తెలుగు ప్రేరణాత్మక కథలు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు కొన్ని ఆంగ్లంలో 600 పుస్తకాలు తో నిండి ఉన్న ఈ- లైబ్రరీ తదితర లైబ్రరీ కేందంలోని మహిళలకు స్ఫూర్తినిచ్చే విద్యను అందించే సాధికారత కల్పించే లక్ష్యంతోనే ఈ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబద్ధత స్ఫూర్తిదాయకం అర్థవంతమైన మార్పు తీసుకోవడానికి వయస్సు అడ్డంకి కాదని అలాగే ఇలాంటి గ్రంథాలు పరివర్తనకు బీజాలు చదవడానికి ఉన్న జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా వారిని ప్రేరేపించడం ఇక్కడ ఉన్న ప్రతి స్త్రీల ను నేను కోరుకుంటున్నాను తెలిపారు. ఆకర్షణ సతీష్ ఓపెన్ లైబ్రరీల సంఖ్య 21కి చేరుకున్నాయని తెలిపారు. తెలంగాణ తమిళనాడు అంతటా 14,600 కంటే ఎక్కువ పుస్తకాలు విరాళంగా ఇవ్వబడ్డాయని గ్రంథాలయాలను ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ క్యాన్సర్ ఆస్పత్రులు పోలీస్ స్టేషన్లు భరోసా కేంద్రాలు అనాధాశ్రయాలు జువైనల్ హోం ఎయిడ్స్ ప్రభావిత పిల్లల గృహాల లో వీధి గ్రంథాలలో ఆలోచనత్మకంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ గ్రంథాలయాలు అందరికీ ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం సతీష్ ఓపెన్ లైబ్రరీ ఫోరం వ్యవస్థాపకురాలు ఆకర్షణ దీనిని 2021 లో తన 9 సంవత్సరాల వయసులో ప్రారంభించింది. గత ఐదు సంవత్సరాలలో ఆమె అక్షరాసత పుస్తకాలు పొందడానికి శక్తివంతమైన ఉద్యమంగా పనిచేశాయని అందరికీ ఆనందకరమైన వైద్యం చేసే అనుభవం మాత్రమే ఉద్దేశంతోనే ఈ లైబ్రరీ ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం ఈ లైబ్రరీ వ్యవస్థాపకరాలు ఆకర్షణ పుస్తకాలకు స్వస్థత స్ఫూర్తినిచ్చే జీవితాలను మార్చే శక్తి ఉందని నమ్ముతున్నామని అందువలన ఈ ప్రయాణాన్ని ప్రారంభించామని ఈ లైబ్రరీ ఇక్కడ అద్భుతమైన మహిళలకు నా బహుమతి అని వారికి అర్థమైన బలం విశ్వాసం ధ్యానం తెస్తుందని నేను నమ్ముతున్నానని తెలిపారు. అనంతరం కొన్ని నాలెడ్జి బేస్డ్ పుస్తకాలను పేదల పేద విద్యార్థులకు పంచిపెట్టారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి


- సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసిన జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్28,(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 68 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆదేవిధంగా ప్రజాభవన్ నుండి వచ్చే ధరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోర్ బంజారులు అన్ని రంగాల్లో రాణించాలి

- పంజాబ్ మాజీ మంత్రి, ఎస్‌జిపిసి మాజీ అధ్యక్షురాలు బీబీ జాగీర్ కౌర్



**మహేశ్వరం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** బంజారా సోదరులు అన్ని రంగాల్లో రాణిస్తూ తనదైన ప్రతిభను సమజంలో నిరూపిస్తూ ముందుకు దూళస్తుకెళ్తుందని ఎస్ జి పి సి సభ్యులు అమృత్సర్ మాజీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి బీబీ జాగీర్ కౌర్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని భారత్ గోర్ బంజారా సేవ సమితి కార్యాలయంలో శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్ జి పి సి సుప్రీం గురుద్వారా నిర్వహణ కమిటీ) అనేది భారతదేశంలోని పంజాబ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు మరియు చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతంలోని గురుద్వారాలు, సిక్కు ప్రార్థనా స్థలాల నిర్వహణకు బాధ్యత వహించే ఒక సంస్థ అధ్యక్షురాలు బీబీ జాగీర్ కౌర్, కపుర్తల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ యువరాజ్ భూపిందర్ సింగ్‌లకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, మాజీ ఎంపీ ధారావత్ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, సోషల్ యాక్టివిస్ట్ బి డేవిడ్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, రంగారెడ్డి జిల్లా గిరిజన సీనియర్ నాయకులు భానోత్ నాగేష్ తో కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని బంజారా, బంజారా రవాణా సోదరులు ఐక్యమత్యంతో ఉండి జాతి అభివృద్ధికి పాటుపడాలన్నారు. బంజారా జాతి అనేక సమస్యలతో బాధపడుతూ దేశానికే బాట చూపించినటువంటి బజారాలు నేడు బతకడానికి మార్గం లేక సతవతమవుతూ 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కనీస సౌకర్యాలు లేకుండా దేశంలోని 1,50,000 తండాలు గ్రామాలకు పట్టణాలకు దూరంగా గుట్టలలో చట్టలల్లో అడవులలో జీవనం సాగిస్తున్నటువంటి కోట్లాదిమంది బంజారాలను అభివృద్ధి పదం వైపు నడిపించడానికి ముఖ్యంగా యువకులు బంజారా యువకులు, గోర్ యువకులు, లవణ యువకులు, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బంజారా సోదరులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

## రూ.12 కోట్లతో ఇండోర్ సబ్‌స్టేషన్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** పెరుగుతున్న జనాభాకు అణుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరువు పట్టణంలో 12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా పటాన్ చెరు పట్టణంలో ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పాశమైలారం నుండి నేరుగా నూతన సబ్ స్టేషన్ కి ప్రత్యేక లైను వేయడంతో పాటు పటాన్ చెరు, రామచంద్రాపురం పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 132 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎంపీడీవో యాదగిరి, విద్యుత్ శాఖ ఎడిఈ లు సంజీవ్, నాగరాజు, రవికాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నివర్తి దేవ్, అంతిరెడ్డి, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, షకీల్, ఐలేష్, హమీద్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మేడే దినోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ


- తోటపల్లి శంకర్




**జవహర్‌నగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** మేడే దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరి ప్రసాద్ నగర్ లో 139 వ మేడే దినోత్సవ గోడపత్రికను గిరి ప్రసాద్ నగర్ లోని సిపిఐ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం కాప్రా మండల అధ్యక్షులు కొండపల్లి సత్యం అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ ప్రపంచమంతా కార్మికులు జరుపుకునే ఏకైక దినోత్సవం మేడే దినోత్సవం అని నేడు ప్రపంచంలో నైనాభారత దేశంలోనైనా కార్మికులు ఎనిమిది గంటలు పని దినాన్ని పనిచేసే ప్రదేశాలలో సమానత్వాన్ని కనీస వేతనాలు పొందుతున్నారంటే అవి ఆనాడు కంపెనీ యాజమాన్యాలకు వ్యతిరేకంగా చికాగో నగరంలో 16 గంటలుగా ఉన్న పని దినాన్ని తగ్గించాలని కోరుతూ చేసిన పోరాట ఫలితం వల్లే నేడు కార్మికులు ఇప్పుడున్న హక్కులను పొందారని కానీ నేటి పాలకులు పనిగంటల దినాన్ని తగ్గించి కార్మికులపై పని ఒత్తిడి పెంచి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మేడే స్ఫూర్తితో ఇప్పుడున్న కార్మికులందరూ ఐక్యంగా కలిసి కార్మికుల యొక్క హక్కుల గురించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ మేడే దినోత్సవ స్ఫూర్తిని వక్రీకరిస్తూ కార్మికులు తిరిగి బానిసత్వ యుగంలోకి నడిపి కుల వృత్తులను పెంచి పోషిస్తున్నాయని దీనివల్ల ప్రజల మధ్య అసమానతలు పెరిగే ప్రమాదం ఉందని దీనిని కార్మికులకు గ్రహించి మే డే స్ఫూర్తిని ప్రజలందరికీ తెలియజేసేలా మేడే కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ రాజు నాయక్ ,ఏఐటియుసి గిరిప్రసాద్ నగర్ నాయకులు ఎల్లయ్య, శ్యామ్, దాస్, నాని ,కొండ సూర్యం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ పంపిణీ కేంద్రాల వద్ద వసతులు కల్పించండి

- దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్



**జవహర్ నగర్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డ్వాక్రా భవన్లో వృద్ధులకు వికలాంగులకు ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నారని ఈ పంపిణీ కార్యక్రమం శనివారం నుంచి మొదలు కాగా మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని టెంటు తాగునీటి వస్తువులు కల్పించాలని ఆసరా పింఛన్లు పంపిణీచి చేసే దగ్గర కనీస వసతులు లేక వృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వృద్ధులు దివ్యాంగుల బాధలను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ అధికారులు పింఛన్ పంపిణీ కేంద్రం వద్ద తాగునీటి వసతిని మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని నీడ కోసం టెంటు సౌకర్యాలు కల్పించాలని వికలాంగుల హక్కుల ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. వేసవి దృష్ట్యా విపరీతంగా మండుతున్న ఎండల వల్ల వృద్ధులు నిలబడలేక పోతున్నారని కనీసం వారికోసం కూర్చోవడానికి కుర్చీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

# పెండింగ్ సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం

- 30 రోజుల్లో భూమి మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి





**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం కలగనుందని, రైతుల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం వీణవంక మండలం చల్లూరు లోని రైతువేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం సమస్యను సంబంధిత అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలనే విషయమై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. అధికారి పరిష్కరించిన భూ సమస్యపై సంబంధిత అర్జీదారు సంతృప్తి చెందని పక్షంలో అప్పీలు వ్యవస్థను ఈ చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్కు అధికారాలు కల్పించారని తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడం లో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయి లోనే త్వరితగతిన పరిష్కారంఅవుతాయని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. భూమికి భూధార్ సంఖ్య కేటాయింపునకు ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూఆక్రమణలు అరికట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. ధరణిలో ఇప్పటికే దరఖాస్తు చేసిన వారి సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూ భారతిలో మ్యుటేషన్ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ క్షేత్రస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమేష బాబు, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి: కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అర్జీదారు దరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలులేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించాలని అన్నారు. కమిటీ ఆమోదించిన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి ముందుగా ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. అనర్హులు ఉంటే జాబితా నుండి తొలగించాలని అన్నారు. ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ తహసిల్దార్ రాజేశ్వరి, ఎం.పి.డిఓ, పంచాయతీ కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**వెల్గటూర్,ఏప్రిల్28(నినాదం న్యూస్):** వెల్గటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని డీసీవో సీహెచ్ మనోజ్ కుమార్,జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్ జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం తూకం వేయడం, రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం తదితర ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పాక్స్ కార్యదర్శి ఎస్ పూర్ణ చందర్,స్టాఫ్ అసిస్టెంట్ అనిల్, సబ్ స్టాఫ్ సంతోష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపిఎస్**



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ బస్టాండ్‌లో చోటుచేసుకునే దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు సోమవారం పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ అవుట్‌పోస్ట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మా ట్లాడుతూ, బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎదు రయ్యే ఇబ్బందులను తొలగించడానికి, ము ఖ్యంగా దొంగతనాల నియంత్రణకు ఈ అవుట్‌పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుం దని అన్నారు. ఇప్పటికే బస్టాండ్ ఆవరణలో ఉన్న 45 సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశామని తెలిపారు. భవి ష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో మరో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు వెల్లడించారు.

ఈ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో 24 గంటల పాటు పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని కమిషనర్ తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఈ అవుట్‌పోస్ట్‌ను సంప్రదించవచ్చని సూచించారు. అంతేకాకుండా, జేబు దొంగల చిత్రాలను ప్రజలకు కనిపిం చేలా ప్రత్యేక బోర్డులపై ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులు దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని కమిషనర్ గుర్తు చేశారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల బంగారం, 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై రాజన్న, ఆర్టీసీ అధికారులు ఎస్ భూపతి రెడ్డి డిప్యూటీ రీజనల్ మేనేజర్, ఆపరేషన్స్, కరీంనగర్ రీజియన్, డిపో మేనేజర్‌లు విజయ మాధురి, శ్రీనివాస్, బస్టాండ్ ఏటీఎం జి సురేష్, కార్గో మేనేజర్ రామారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారతీయ స్వర్ణకార సంఘంకు ఎన్నికైన రవీంద్రచారి



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో ఆదివారం జరిగిన అఖిల భారతీయ స్వర్ణకార్ సంఘ్ జాతీయ శాఖ అధ్యక్షులు యశ్పాల్ చౌహాన్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి రవివర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పదాధికారులచే ప్రమాణ స్వీకార మహోత్సవంలో స్వర్ణకార సంఘం సౌత్ ఇండియా ఇన్చార్జి జల్లపల్లి పెంటయ్య చారి సమక్షంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి , ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి ప్రతిపాదనలో ఉమ్మడి జిల్లా నుండి కందుకూరి పూర్ణాచారి జాయింట్ సెక్రెటరీ గా, శ్రీరామోజు రవీంద్ర చారి జాతీయ మెంబర్‌గా ఎన్నికయ్యారు. వీరందరికీ నియమాక పత్రం అందించి , ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందని ఇంచార్జి పెంటయ్యా చారి తెలిపారు.వీరి ఎంపిక పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్వర్ణకార సంఘ బాధ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పాత వస్తువుల వేలం విజయవంతం

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపిఎస్**



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉపయోగించబడిన, పాత వస్తువుల వేలం సోమవారం. కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వేలం ద్వారా మొత్తం 4,41,100 ఆదాయం సమకూరిందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.వేలంలో వివిధ రకాలకు చెందిన మొత్తం 7 లాట్లను ఉంచగా, వాటికి మంచి స్పందన లభించింది. పాత ఫర్నిచర్ ఇతర పనికిరాని వస్తువులను కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం జమ చేస్తామని వెల్లడించారు. ఈ వేలం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

# చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**జమ్మికుంట ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** వీణవంక మండలం చల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడి ఓపి రికార్డును తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చిన కార ణాన్ని తెలుసుకున్నారు. ఫిమేల్ వార్డు సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీతో మాట్లాడారు. సాధారణ ప్రసవం గురించి అవగాహన కల్పిం చారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్‌లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. బిపి, షు గర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరం తరం అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. టెలివిజన్లో అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ వెంట పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ సుచిత్ర ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సం దర్శించారు. కొను గోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం, ప్యాడీ క్లీనర్ పనితీరును పరిశీలించారు. ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరు కోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలు ధాన్యాలను వేరువేరు కల్లాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధా న్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించా లని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు

**ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ పెరుమాళ్**




**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ పెరుమాళ్ హాజరు కాగా రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి, జిల్లాకు చెందిన శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జులు పురమల్ల శ్రీనివాస్, ఒడితల ప్రణవ్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మృత్యుంజయం, ఆరెపల్లి మోహన్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలియజేసినారు.గత ప్రభుత్వంలో లక్షల రూపాయలు సంపాదించుకొన్న వాళ్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి పైరవీలు చేసుకుంటున్నారు.దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడ్డ, కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, పార్టీ జెండాలు మోస్తున్నారు.జిల్లాకు చెందిన కష్టపడ్డ నాయకులకు పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల కేటాయింపు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పై విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నమిండ్ల శ్రీనివాస్ , రఘునాథ్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, వైద్యుల అంజన్ కుమార్, ఊట్కూరి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, ఏండి తాజ్ కర్ర సత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావన్ నాయక్, ముత్యం శంకర్, సిరాజు హుస్సేన్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, అహమ్మద్ అలీ,కుర్ర పోచయ్య,కామ్రెడ్డి రామిరెడ్డి,పంజాల స్వామి గౌడ్, ఎం రాజేందర్, ఆకుల ప్రకాష్, ఎలగందుల మల్లేశం, పత్తి కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి




**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం గండ్రపల్లి మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మణ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ, తోట లక్ష్మణ్ మాతృమూర్తి ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ సంపత్ మల్లేష్ హరీష్ మధుకర్ పవన్ రంజిత్ తదితర నాయకులు ఉన్నారు.

# బిఆర్ఎస్ సభ విజయవంతంతో శ్రేణుల్లో జోష్

- ఆ ముగ్గురు మంత్రులకు ఉల్కిపాటు ఎందుకు
- బస్సులను ఆపించడంలో ఫెయిల్ అయిన మంత్రి
- శాసన సభ్యులు

**గంగుల కమలాకర్**



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** భారత దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీ రాజతోచ్చవం చేయడం చరిత్ర సృష్టించిందని ఏంఎల్ఏ గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం రోజున అయన నివాసంలో ఏర్పాటు, చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ 17 నెలలలో రాష్ట్రము విధ్వంసం చేసిందని, సభ జరుగుతుండగానే ముగ్గురు మంత్రులు ఉల్కిపడ్డారని, తెలంగాణ ఉద్యమ సమయం లో ఆ ముగ్గురు మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైస్సార్ పార్టీలో, సీతక్క తెలుగుదేశం లో పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్‌లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది కాదు వాళ్ళ మెడలు వంచి తెచ్చుకొన్నాం. బిఆర్ఎస్ మీటింగ్‌కు స్కూల్ బస్సులు పంపితే లక్ష పెనాల్టీ వేస్తాంని యాజమాన్యం ను ప్రభుత్వం. బెదిరించిదని దానికి భయపడ కుండా బస్సులు పంపినారు. అంటేనే మా సభ విజవంతం అయిందని అర్థం చేసుకోవాలి, అదే మీటింగ్ కాంగ్రెస్ ఇచ్చినా ఆమీలపై దమ్మెంటే మీటింగ్ పెట్టండని సవాల్ చేశారు. మంత్రులు ఉల్కిపడకండి సభ ఫెయిల్ అని చెప్పకండి కేసిఆర్ మాట్లాడినప్పుడు ఒక్కరు కూడా బయటకు పోలేదు, తెలంగాణ ప్రజల పక్షాన పోరాడేది బిఆర్ఎస్ మాత్రమే, బస్సులు కొరకు ఇబ్బంది పెట్టారు.

తగినన్ని ఆర్టిసి బస్సులు ఇవ్వలేదు ప్రయివేట్ బస్సులు తీసుకొ న్నాం. వాటిని ఆర్టిఏ అధికారులకు చెప్పి ఆపివేయడం. రవాణా మంత్రి అవివేకానికి నిదర్శనం అన్నారు.ఈ విలేకరుల సమావేశం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఏంఎల్ఏ సుంకే రవిశంకర్, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, కొత్తపల్లి మాజీ మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏ. శ్రీనివాసులు అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే దిశగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్, అధికారుల సహకారంతో ఈ సందేశం ప్రతి ఒక్కరికి చేరేలా చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మహమ్మద్ అమర్, పాలకవర్గ సభ్యులు అహ్మాద్, జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ మహేష్, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో తెలంగాణకు ఏం చేశారని రజితోత్సవ సంబరాలు

**వంచ శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ అడహాక్ కమిటీ, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం**



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ రజితోత్సవ సభ అట్టహాసమే తప్ప, గులాబీ సభ ప్రజలు ఆశించినంత గుబాళించ లేదని, కెసిఆర్ బిఆర్ ఎస్ పార్టీని ప్రజలు నమ్మరని ఈ సభతో తేలిపోయిందని. గత 10 ఏళ్లలో కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని. ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని. తెలంగాణ ఉద్యమం సబ్బండ వర్గాల కష్టం, అమరవీరుల త్యాగాలు, అనేక మంది బలిదానాలతో తెలంగాణ తెచ్చుకోగలిగామని, ఇందులో కేసీఆర్ పాత్ర శూన్యమని, తెలంగాణ ప్రజలను మాటల గారడీతో మోసం చేయడం తప్ప 10 ఏళ్లలో ఏం ఒరగబెట్టారని , ఎల్కతుర్తిలో రజితోత్సవ సభ నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దళిత ముఖ్యమంత్రి ఓ నాటకం. బంగారు తెలంగాణ ఓ బూటకం. తెలంగాణ ఉద్యమం కేవలం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడానికి తీసిన సినిమా. ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ ను పక్కన పెట్టి బిఆర్ఎస్ పేరుతో తెలంగాణ ఆత్మను వదిలేసిన వదిలేసిన ద్రోహి కేసీఆర్. దేశ ప్రధాని కావాలని దేశ రాజకీయాలపై దృష్టి పెట్టి, టిఆర్ఎస్ ను వదులుకొని బీఆర్ఎస్ అని పెట్టి కెసిఆర్ కలలు కన్నారు. . మోడీ, కేడి 11 సంవత్సరాల తెలంగాణకు 11 రూపాయలు ఇవ్వలేదని ఎల్కతుర్తి రజితోత్సవ సభలో ప్రగల్భాలు పలికాడు. కాలం కలిసి రాలేదు, మళ్ళీ జై తెలంగాణ సభ పెట్టారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్, టిఆర్ఎస్ పార్టీ ఒకటేనని ప్రజలను నమ్మిం చేందుకు ఈ రజితోత్సవ సం బరాలు చేసు కోవడం, ప్రజల దృష్టిని మళ్లిం చడానికి కెసిఆర్ కుట్రలు, కుతం త్రాలు పన్నుతు న్నారని అగ్గిపెట్టె దొరకని హరీష్ రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావు, వినోద రావులు టిఆర్ఎస్‌లో ఉన్నంతకాలం కెసిఆర్ కు ఓటమి తప్పదన్నారు.రజితోత్సవ సభలో కెసిఆర్ చేసిన ప్రసంగం ఒక బూటకమని తేలిపోయింది. ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న పుడు తెలంగాణ పదాన్ని నిషేధించే ప్రయత్నం చేశారని కల్ల బొల్లి మాటలు, ఊకదంపుడు ప్రసం గాలతో మళ్లీ తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ కోసం చంద్ర బాబు నాయుడు లేఖ ఇస్తేనే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ మర్చిపోయి సోయి లేకుండా మాట్లాడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు అంటే కెసిఆర్ కు అంత భయం ఎందుకు? చంద్రబాబు పేరు ఎత్తైనది కేసీఆర్‌కు నిద్ర పట్టడం లేదేమో, దొంగ దొంగ అంటే లాగులు తడుపుకోవడం దేనికి? తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆమోదించలేదు. గత పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని దరిదాపుల్లోకి చేరనివ్వ లేదు. పార్లమెంట్ ఎన్నికలలో గుండు సున్నాను కేసీఆర్ చేతిలో పెట్టి ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకోమని తీర్పు ఇచ్చారు. అయినా కెసిఆర్ లో మార్పు రాలేదన్నారు.

# నోటిలో ఈ లక్షణాలు కనిపిస్తే
# లైట్ తీసుకోవద్దు



**.శరీరంలోని అనేక రకాల వ్యాధుల లక్షణాలు నోటిలో మొదటగా కనిపిస్తాయి. నోటిలో చిన్నచిన్న మార్పులు వచ్చాయంటే.. శరీరంలో ఏదో తేడా జరుగుతోంది అని భావించాలి. ఈ మార్పులను గమనిస్తే పెద్ద వ్యాధులను ముందే గుర్తించడానికి అవకాశం ఉంటుంది. ఆరోగ్య పరిరక్షణలో ఇది ఒక మంచి అడుగు. నోటిలో ఉండే సూక్ష్మజీవులు మొదటగా దంతాలను ప్రభావితం చేస్తాయి. ఆ తరువాత చిగుళ్లపై ప్రభావం చూపుతాయి.**

.నోటిలో పెరిగిన సూక్ష్మజీవులు శరీరంలోకి చొచ్చుకుపోతాయి. తర్వాత అవి రక్తనాళాల్లోకి చేరి శరీరంలోని ఇతర భాగాల్లోనూ వ్యాధులు పెంచుతాయి. అందుకే నోటిని శుభ్రంగా ఉంచడం చాలా అవసరం. మధుమేహం ఉన్నవారు ఎక్కువగా చిగుళ్ల సమస్యలతో బాధపడతారు. షుగర్ ఎక్కువగా ఉండడం వల్ల చిగుళ్లలో వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందుతాయి. చిగుళ్ళ నొప్పి రావడం, దంతాలు నెమ్మదిగా వదులుగా మారడం జరుగుతుంది. దీనివల్ల దంతాలను కోల్పోయే అవకాశం కూడా ఉంటుంది. పేగు వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, గుండె సంబంధిత జబ్బులు నోటి ఆరోగ్యానికి బలమైన సంబంధం కలిగి ఉంటాయి. నోటిలో వ్యాధి లక్షణాలు కనిపిస్తే శరీరంలోని ఇతర అవయవాలలో కూడా సమస్యలు మొదలై ఉంటాయని భావించాలి. అందుకే నోటిలో మార్పులు కనిపిస్తే సాధారణంగా తీసిపారేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. కొంతమందికి తరచుగా నోరు పొడిబారడం కనిపిస్తుంది. నాలుకకి అంటుకున్నట్టు అనిపిస్తుంది. నోటిలో చికాకు ఎక్కువగా ఉంటుంది. ఇది చిన్న సమస్యలా కనిపించినా.. అసలు సమస్యకు ఇది ముఖ్యమైన సంకేతం కావచ్చు. నోటిలో తేమ తగ్గిపోతే నోటిలోని సూక్ష్మజీవులు పెరుగుతాయి. సాధారణ పరిస్థితుల్లో లాలాజలం నోటిని శుభ్రంగా ఉంచుతుంది. లాలాజలం వల్ల నోటిలో ఉన్న హానికరమైన సూక్ష్మజీవులు తొలగిపోతాయి. కానీ లాలాజలం సరిపోకపోతే దంతాలు వదులుగా మారే అవకాశం ఉంటుంది. ఇది తర్వాతి దశలో దంతాలు తొలగిపోవడానికి కారణం అవుతుంది. నోటిలో వ్యాధి లక్షణాలు కనిపిస్తే వాటి మూల కారణం తెలుసుకొని చికిత్స చేయాలి. ఈ సమస్యలను చిన్నవిగా తీసుకోకూడదు. ఎందుకంటే చిన్నచిన్న లక్షణాలు కూడా పెద్ద సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకో వడానికి పుష్కలంగా నీరు తాగడం చాలా మంచిది. నీరు తాగడం వల్ల నోటిలో తేమ పెరుగు తుంది. లాలాజల ఉత్పత్తి బాగా జరుగుతుంది. ఇది దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగడం మంచిది. ఇది నోటి ఆరోగ్యాన్ని కాపాడటమే కాదు మొత్తం శరీర ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచుతుంది.



## పని వెంటనే పూర్తి చేసేయాలా..
# మీ వర్క్ ఫోకస్ పెంచే సీక్రెట్ ఫుడ్స్



.పని వాతావరణంలో ఏకాగ్రత, ఉత్పాదకతను పెంచడం ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ సవాలుగా మారింది. రోజంతా కంప్యూటర్ స్క్రీన్‌ల ముందు గడపడం లేదా వరుసగా సమావేశాల్లో పాల్గొనడం వల్ల మానసిక అలసట, ఏకాగ్రత తగ్గుతాయి. అయితే, సరైన సమయంలో ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవడం ద్వారా మీ మెదడును చురుగ్గా ఉంచి, శక్తిని పెంచవచ్చు. పనిలో ఫోకస్ అండ్ ప్రొడక్టివిటీని మెరుగుపరిచే ఆరు ఆరోగ్యకరమైన స్నాక్స్ ఇవి. ఈ స్నాక్స్ సులభంగా తయారు చేసుకోవచ్చు. పోషకాలతో నిండినవి, మీ రోజువారీ ఆఫీస్ రొటీన్‌కు సరిపోతాయి.

.**1. బాదం, వాల్‌నట్స్** బాదం, వాల్‌నట్స్ వంటివి ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ %జు%, మెగ్నీషియంకు అద్భుతమైన సోర్స్. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఒక చిన్న డబ్బాలో 10-12 బాదం లేదా వాల్‌నట్స్‌ను ఆఫీస్‌కు తీసుకెళ్లండి. ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచి, మధ్యాహ్నం శక్తి తగ్గిపోకుండా చేస్తాయి. ఉప్పు లేదా చక్కెర కోటింగ్ లేని గింజలను ఎంచుకోండి.

**2. గ్రీక్ యోగర్ట్, బెర్రీలు**
.గ్రీక్ యోగర్ట్ ప్రోటీన్, ప్రోబయోటిక్స్‌తో నిండి ఉంటుంది, ఇవు జీర్ణక్రియను మెరుగుపరిచి మానసిక స్పష్టతను పెంచుతాయి. ఒక చిన్న కప్పు గ్రీక్ యోగర్ట్‌లో స్ట్రాబెర్రీలు లేదా బ్లూబెర్రీలు వంటి తాజా బెర్రీలను కలపండి. బెర్రీలలోని యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి దృష్టిని మెరుగుపరుస్తాయి. ఈ స్నాక్ ఆఫీస్‌లో సులభంగా తినడానికి అనువైనది తాజాగా ఉంటుంది.

**3. హమ్మస్‌తో కూరగాయ స్టిక్స్**
.క్యారెట్, కీర దోసకాయ, బెల్ పెప్పర్ స్టిక్స్‌తో హమ్మస్ అనే ఒక ఆరోగ్యకరమైన, రుచికరమైన స్నాక్ చేసుకోవచ్చు. హమ్మస్‌లోని చిక్‌పీస్ ప్రోటీన్, ఫైబర్‌ను అందిస్తాయి, ఇవి శక్తిని స్థిరంగా ఉంచుతాయి. కూరగాయలు విటమిన్లు ఖనిజాలను అందించి, మీ మెదడును చురుగ్గా ఉంచుతాయి. ఒక చిన్న డబ్బాలో హమ్మస్ ముందుగా కట్ చేసిన కూరగాయలను తీసుకెళ్తే సులభంగా ఆఫీస్ బ్రేక్ సమయంలో తినొచ్చు.


**4. అవకాడో టోస్ట్**
.అవకాడో టోస్ట్ ఒక సింపుల్ అండ్ హెల్తీ స్నాక్, ఇది ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్‌ను అందిస్తుంది. ఒక సన్నని బ్రౌన్ బ్రెడ్ స్లైస్‌పై అవకాడోను మెత్తగా రుద్ది, కొద్దిగా నిమ్మరసం ఒక చిటికెడు ఉప్పు జోడించండి. అవకాడోలోని ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి, బ్రౌన్ బ్రెడ్ సంక్లిష్ట కార్బోహైడ్రేట్లను అందిస్తుంది, ఇవి శక్తిని ఎక్కువ సేపు నిలుపుతాయి. ఈ స్నాక్‌ను ఆఫీస్‌కు తీసుకెళ్లడానికి ఒక ఎయిర్‌టైట్ డబ్బాలో ప్యాక్ చేయండి.

**5. బాయిల్డ్ ఎగ్ స్లైస్**
.బాయిల్డ్ ఎగ్ ఒక సులభమైన ప్రోటీన్‌తో నిండిన స్నాక్, ఇది దీర్ఘకాల శక్తిని అందిస్తుంది. ఒక లేదా రెండు గుడ్లను ఉడకబెట్టి, కొద్దిగా నల్ల మిరియాలు లేదా చాట్ మసాలా చల్లండి. గుడ్డులోని ప్రోటీన్ కోలిన్ మెదడు కణాల సమాచార ప్రసారాన్ని మెరుగుపరుస్తాయి, దృష్టిని పెంచుతాయి. ఈ స్నాక్ తయారు చేయడానికి కొన్ని నిమిషాలు మాత్రమే పడుతుంది ఆఫీస్ డెస్క్ వద్ద తినడానికి అనుకూలంగా ఉంటుంది.

**6. బెర్రీ స్మూతీ**
.ఒక చిన్న స్మూతీ బాటిల్‌లో బెర్రీలు, బనానా, కొద్దిగా గ్రీక్ యోగర్ట్ లేదా బాదం పాలను కలిపి ఒక రిఫ్రెషింగ్ స్మూతీ తయారు చేయండి. బెర్రీలు యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి, బనానా సహజ చక్కెరలు పొటాషియంను అందిస్తుంది, ఇవి మానసిక అలసటను తగ్గిస్తాయి. ఈ స్మూతీని ఉదయం తయారు చేసి, ఆఫీస్‌లో చిన్న బ్రేక్ సమయంలో సిప్ చేయండి. చక్కెర జోడించకుండా సహజ రుచులను ఆస్వాదించండి.

## పుట్టగొడుగులను
# లొట్టలేసుకుని తింటున్నారా?

.నోటికి రుచిగా ఉండాలే కానీ.. ఈ మధ్య కాలంలో చాలామంది ఏది పడితే అది, ఎలా పడితే అలా తినేస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాలను ఎలా తినాలో అలానే తినాలి. ఇష్టమొచ్చినట్లు తింటామంటే తర్వాత చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎంతో జాగ్రత్తగా తినాల్సిన ఆహార పదార్థాలలో పుట్టగొడుగులు(మష్రూమ్) ఒకటి. పుట్టగొడుగులు సరిగ్గా తింటే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో.. సరిగ్గా తినకుంటే రివర్స్ అయి తీవ్ర అనారోగ్య సమస్యలు



వస్తాయి. సరిగ్గా ఉడికించని షిటేక్ పుట్టగొడుగులను తింటే వీపు అంతటా దురదతో కూడిన దద్దుర్లు రావొచ్చు. ఆ దద్దుర్లు, కొరడాతో కొట్టినట్లుగా చారలుగా, ఎరుపు రంగులో కనిపిస్తాయి. ఇది లెంటినాన్ అనే కార్బోహైడ్రేట్‌కు అధికంగా వచ్చే తాపజనక ప్రతిచర్య వల్ల వస్తుంది. సాధారణంగా వంట సమయంలో అధిక ఉష్ణోగ్రతల వద్ద కార్బ్ విచ్ఛిన్నమవుతుంది, కానీ పచ్చి, ఉడికించని షిటేక్ పుట్టగొడుగులు సరిగ్గా ఉడకకుండానే తింటే రక్కాలొచ్చేలా గోక్కోవాల్సి వస్తుంది. అయితే మంచిగా ఉడికించిన మష్రూమ్స్ కర్రీ తింటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.. చలికి తట్టుకోలేని వారు మష్రూమ్స్ తింటే మంచి ఫలితం ఉంటుంది. పుట్టగొడుగులను తినడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, థైరాయిడ్ మొదలైన వాటి ప్రమాదాన్ని కడుపు సమస్యలు లేదా అల్సర్ సమస్యలు ఉన్నవారిలో పుట్టగొడుగులను తినడం వల్ల ఈ సమస్య తగ్గుతుంది. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. అలాగే మలబద్ధకం లక్షణాలను తగ్గించడానికి పుట్టగొడుగులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మొటిమల సమస్యలకు చెక్ పెట్టేందుకు కూడా పుట్టగొడుగులు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి మీరు మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను తీసుకోవడం ప్రారంభిస్తే, మొటిమలను తగ్గించుకోవచ్చు. అయితే ఒక్క విషయం గుర్తుపెట్టుకోండి.. బాగా ఉడికించిన తర్వాతనే వాటిని తినాలి.

## మీరు ఈ స్కీమ్‌లో చేరితే
# నెలకు రూ.9,250



.పోస్టాఫీస్ అనేక ప్రజాదరణ పొందిన పథకాలను ముందుకు తెస్తోంది. ఈ ప్రాజెక్టులలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. మీ ఆర్థిక పరిస్థితిని బట్టి మీరు ప్లాన్‌లను ఎంచుకోవచ్చు. మీరు పెట్టుబడుల ద్వారా స్థిరమైన ఆదాయం కోరుకుంటే, మీరు పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ లాగా ఒకేసారి పెట్టుబడి పెట్టాలి. ఈ పెట్టుబడిపై వచ్చే వడ్డీ ప్రతి నెలా మీకు చేరుతుంది. 18 ఏళ్లు పైబడిన ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. మీరు రూ.100 చెల్లించి పోస్టాఫీసులో ఖాతా తెరవవచ్చు. డిపాజిట్ చేసిన నెల తర్వాత నుండి మెచ్యూరిటీ తేదీ వరకు మీకు వడ్డీ లభిస్తుంది. ఒక ఖాతాను వ్యక్తిగతంగా లేదా ఒక వ్యక్తి సంయుక్తంగా తెరవవచ్చు. ఒకే ఖాతాలో గరిష్టంగా రూ. 9 లక్షల వరకు, ఉమ్మడి ఖాతాలో రూ. 15 లక్షల వరకు జమ చేయవచ్చు. మీరు నామినీని సూచించే అవకాశం కూడా పొందుతారు. మెచ్యూరిటీ తేదీకి ముందే పెట్టుబడిదారుడు మరణిస్తే, నామినీకి ఆ మొత్తం లభిస్తుంది. కానీ ఈ ప్రాజెక్టుకు ఎటువంటి పన్ను మినహాయింపులు లేవు. పోస్టాఫీసు ప్రస్తుతం నెలవారీ ఆదాయ పథకంపై 7.4 శాతం వడ్డీని చెల్లిస్తోంది. ప్రాజెక్టు వ్యవధి ఐదు సంవత్సరాలు. మీరు ఉమ్మడి ఖాతాలో రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టి నెలకు రూ.9,250 సంపాదించవచ్చు. మీకు 7.4 శాతం వడ్డీ వస్తే ప్రతి నెలా వడ్డీగా రూ. 9,250 అందుతుంది. మీరు రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, మీకు మొత్తం రూ.66,600 వడ్డీ లభిస్తుంది. నెలవారీ ఆదాయం రూ. 5,550.

## మే 21న మార్కెట్లో సందడి చేయనున్న టాటా మోటర్స్

.టాటా మోటార్స్ మే 21న పెద్ద సందడి చేయబోతోంది. కంపెనీ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ లాంచ్ చేనుంది. టాటా మోటార్స్ ఈ కారు మే 21న మార్కెట్లోకి వస్తుందని కంపెనీకి సంబంధించిన వర్గాలు తెలిపాయి. టాటా ఆల్ట్రోజ్ ఒక ప్రీమి యం హ్యాచ్‌బ్యాక్ కారు. ఇది క్రాస్‌ఓవర్ హ్యాచ్‌బ్యాక్ కూడా. మార్కెట్లో ఇది మారుతి బాలెనో, మారుతి స్విఫ్ట్ వంటి కార్లతో నేరుగా పోటీపడు తుంది. దీని ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తోంది. ఇది ఇప్పుడు పూర్తి కానుంది. ఈసారి డిజైన్‌తో పాటు, టాటా ఆల్ట్రోజ్‌లో అనేక ఇతర మార్పులను చూడవచ్చు. ఇటీవల దాని అనేక షాట్లు కూడా బయటపడ్డాయి. దీనిలో మీరు కొత్త హెడ్‌లైట్‌ను చూడవచ్చు. టాటా నెక్సాన్, హారియర్‌లలో కూడా ఇలాంటి మార్పులు చేయనుంది. టాటా ఆల్ట్రోజ్ గ్రిల్, బంపర్ కూడా అప్‌డేట్ చేసినట్లు తెలుస్తోంది. ఇది మునుపటి కంటే స్పోర్టియర్ లుక్‌ని ఇస్తుంది. ఇది మాత్రమే కాదు.. మీరు కొత్త టాటా ఆల్ట్రోజ్‌లో 6-ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా పొందవచ్చు. ఈ కారులో వెంటిలేటెడ్ సీట్లను కంపెనీ అందించగలదు. అదే సమ యంలో దాని పెట్రోల్, డీజిల్, పవర్‌ట్రెయి న్‌లో పెద్దగా మార్పు ఉండ దు. దీనికి జోడించగల ఒక పెద్ద కొత్త ఫీచర్ కెమెరా ఆధారిత ఈ ఫీచర్ ఇప్పుడు రూ. 10 లక్షల కంటే తక్కువ ధర ఉన్న అనేక కార్లలో అందుబా టులో ఉంది.

# ఇక పత్రాలన్ని ఒకే పోర్టల్‌లో అప్‌డేట్

### కేంద్రం సరికొత్త వ్యవస్థ..
### ఇది ఎలా పని చేస్తుంది?

.ఆధార్, పాన్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైన వాటిలో పేరు, చిరునామా, మొబైల్ నంబర్ మార్చడానికి ప్రజలు ఇకపై వేర్వేరు కార్యాలయాలను సందర్శించాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం ఏకీకృత డిజిటల్ గుర్తింపు వ్యవస్థను అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. దీని కోసం ప్రజలు నిర్మిస్తున్న పోర్టల్‌లో ఒకే చోట చిరునామా, నంబర్ మొదలైన వాటిని అప్‌డేట్ చేసుకోవచ్చు. ఈ మార్పు అవసరమైన అన్ని గుర్తింపు కార్డులలో స్వయంచాలకంగా అప్‌డేట్ అవుతాయి.

ఈ పోర్టల్ ఎలా పనిచేస్తుంది? ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి అన్ని గుర్తింపు కార్డులు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉండే విధంగా పోర్టల్ రూపొందించారు. అప్‌డేట్ కోసం మీరు పోర్టల్‌కి వెళ్లి ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఉదాహరణకు మొబైల్ నంబర్ మార్చడానికి ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. చిరునామా మార్చడానికి ప్రత్యేక ఆప్షన్. సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేయాలి. మార్పు మూడు పని దినాలలో అన్ని పత్రాలలో అప్‌డేట్ అవుతాయి.



.కొత్త గుర్తింపు కార్డు ఎలా పొందాలి? ఈ మార్పుతో ఈ పోర్టల్‌లో కొత్త గుర్తింపు కార్డు పొందడానికి ఒక ఎంపిక ఉంటుంది. దీని కోసం మీరు రుసుము చెల్లించి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. కొత్త అప్‌డేట్‌తో కూడిన గుర్తింపు కార్డు 7 పని దినాలలోపు పోస్ట్ ద్వారా మీ ఇంటికి చేరుతుంది. కార్యాలయానికి వెళ్లి గుర్తింపు కార్డు పొందాలనుకునే వారికి ఒక ఎంపిక కూడా ఉంది. ఆప్షన్ ఎంచుకున్న తర్వాత వారి మొబైల్‌లో అప్‌డేట్ చేసిన గుర్తింపు కార్డును పొందే తేదీ, సమయం వారికి తెలుస్తుంది. ప్రస్తుతం ట్రయల్ రన్ జరుగుతోంది. త్వరలో ఇది అందుబాటులోకి రానుంది. కొన్ని సాంకేతిక, చట్టపరమైన సమస్యలు ఉన్నాయి. అవి పరిష్కారం చివరి దశలో ఉన్నాయి. ముఖ్యంగా డేటాను సురక్షితంగా ఉంచడానికి పూర్తి ప్రూఫ్ వ్యవస్థను రూపొందించడం ఒక సవాలుగా ఉంది. ఇప్పటివరకు జరిగిన ట్రయల్ రన్లలో 92% కంటే ఎక్కువ ఖచ్చితత్వం సాధించింది. 98% లేదా అంతకంటే ఎక్కువ ఖచ్చితత్వం సాధించిన వెంటనే, దీనిని పరీక్ష కోసం అమలు చేస్తారు. ఆ తర్వాత కొన్ని నెలలకు ఈ పోర్టల్ సాధారణ ప్రజల కోసం ప్రారంభించనున్నారు. అయితే పోర్టల్ పేరు ఇంకా నిర్ణయించలేదు. తుది పరీక్ష పూర్తయిన తర్వాత దాని పేరు నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది. ఏదీ ఏమైనా ఇది త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.

# బంగారం చేయిస్తున్నారా

### -షాపువారు మీ నుంచి దాచే 5 సీక్రెట్స్

.బంగారం చేయిస్తున్నారా.. షాపువారు మీ నుంచి దాచే 5 సీక్రెట్స్.. తెలియకుంటే మోసపోతారు..బంగారం కొనడం అనేది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. డబ్బును దాచాలన్నా, పొదుపు చేయాలన్నా, శుభకార్యాలు జరపాలన్నా అన్నింటికీ బంగారంతోనే ముడి పడి ఉంటుంది. అయితే, బంగారం కొనేటప్పుడు బంగారం షాపు వారు చెప్పే లెక్కలను కొంచెం శ్రద్ధగా పరీక్షించుకోవాలి. వారు చెప్తున్న విషయాలను సరిచూసుకోవాలి. లేదంటే బంగారం ధరలు కొండెక్కిన వేళ మోసపోయే ప్రమాదం ఉంది. బంగారం విక్రయదారులు మీ నుంచి దాచే ఈ 5 రహస్యాల గురించి తెలుసుకోండి.

**1. సీక్రెట్ చార్జీలు..**
.బంగారం కొనేటప్పుడు, షాపు వారు అదనపు ఖర్చుల గురించి కొన్నిసార్లు ముందే స్పష్టంగా చెప్పరు. ఇందులో తయారీ ఖర్చులు, వృథా ఖర్చులు, పన్నులు ఉంటాయి. ఈ ఖర్చులు బంగారం ఫైనల్ ధరను గణనీయంగా పెంచుతాయి. కొనుగోలుదారులు ఈ ఖర్చుల గురించి



తెలుసుకోకపోతే, వారు ఊహించని ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుంది.

**2. స్వచ్ఛత గురించి తప్పుడు సమాచారం**
.కొందరు బంగారం షాపువారు, నగలు తయారు చేసేవారు బంగారం స్వచ్ఛత గురించి తప్పుడు సమాచారం ఇస్తారు. ఉదాహరణకు, 22 క్యారెట్ల బంగారం అని చెప్పి, 18 క్యారెట్ల బంగారాన్ని విక్రయించవచ్చు. ఈ విషయాన్ని స్పష్టంగా వెల్లడించకపోవడం వల్ల కొనుగోలుదారులు మోసపోయే అవకాశం ఉంది.

కాబట్టి దీని గురించిన సమాచారాన్ని ముందే తెలుసుకుని ఉండాలి.

**3. తూకంలో తికమకలు..**
.బంగారం బరువును కొలిచే సమయంలో, కొందరు తప్పుడు త్రాసులను ఉపయోగించవచ్చు లేదా ఆభరణాల్లో ఉన్న రాళ్లు లేదా ఇతర అలంకరణల బరువును బంగారం బరువుతో కలిపి చూపించవచ్చు. ఇది బంగారం బరువును ఎక్కువగా చూపించి, ధరను పెంచేందుకు దారితీస్తుంది.

**4. పాత లేదా రీసైకిల్ చేసిన బంగారం**
.కొన్ని సందర్భాల్లో పాత లేదా రీసైకిల్ చేసిన బంగారు ఆభరణాలను కొత్తవిగా చూపించి విక్రయిస్తారు. ఇటువంటి బంగారం తరచూ నాణ్యతలో తక్కువగా ఉంటుంది, కానీ కొనుగోలుదారులకు ఈ విషయం తెలియకపోవచ్చు.

**5. బైబ్యాక్ నిబంధనలు**
.బంగారం తిరిగి విక్రయించే సమయంలో తమ బైబ్యాక్ విధానాల గురించి స్పష్టంగా వెల్లడించరు. తిరిగి కొనేటప్పుడు వారు గణనీయమైన మొత్తాన్ని తగ్గించవచ్చు లేదా తక్కువ రేటును అందించవచ్చు. ఈ విషయం కొనుగోలు సమయంలో చెప్పకపోవడం వల్ల కొనుగోలుదారులు నష్టపోవచ్చు. బంగారం కొనేటప్పుడు, స్వచ్ఛత ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి, వివరణాత్మక బిల్లింగ్‌ను అడగాలి, మార్కెట్ రేట్లను సరిపోల్చాలి. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు మోసపోకుండా సురక్షితంగా బంగారం కొనుగోలు చేయవచ్చు.

# మార్కెట్

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు
### -కానీ ఈ కంపెనీ షేర్లు నష్టాల్లో



.దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి. సెన్సెక్స్ 130 పాయింట్ల లాభంతో స్టార్ట్ కాగా..నిఫ్టీ 24,100 దగ్గర మొదలైంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎంఅండ్ఎం, సన్‌ఫార్మా, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఎన్టీపీసీ, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. మార్కెట్ రోజులో ఎగువ స్థాయిలో ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లకు పైగా పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ దాదాపు 1.5% పెరిగి 750 పాయింట్లు పెరిగింది. మిడ్‌క్యాప్ దాదాపు 1.5% పెరిగింది. సెన్సెక్స్ 1,000 పాయింట్లు పెరిగి 80,200 దాటింది. ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్, %ంజూ% టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ రికార్డు పెరుగుదల అనేక ఆర్థిక సూచికలు, షేర్ బాజార్లలో ప్రగతిని సూచిస్తూ, ప్రముఖ రంగాలలో వృద్ధిని చూపిస్తోంది. నికర లాభాలు, పలు కీలక రంగాలలో పాజిటివ్ పనితీరుతో, మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్టర్ల మధ్య నమ్మకం కూడా పెరిగింది.



## ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి, ఏప్రిల్ 28(నినాదం):**
ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు, 779 లో 30 గుంటల భూమి ఉందని, భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ తమ అమ్మకు ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని, తమ అమ్మగారు 2020 అక్టోబర్ 18న మరణించారని ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. డి.చంద్రశేఖర్ సరెండర్

### -రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్

**పెద్దపల్లి, ఏప్రిల్ -28 (నినాదం న్యూస్):**
రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 26 న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి.యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల,జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని,ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని, తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరెండర్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డా.బి.చంద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలను శ్రమదోపిడీకి గురి చేస్తున్న ప్రభుత్వాలు



**మంథని ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను శ్రమదోపిడి గురి చేస్తున్నాయని కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ విమర్శించారు.సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం తోట గోపయ్య పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో కూలీలు ఎండలో మూడు కిలోమీటర్లు కాలినడకన నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నారని అన్నారు. ఇంత దూరం ఎర్రటి ఎండలో కాలినడకన వచ్చి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు.వారం వారం ప్లే స్లిప్పులు వేతనాలు విడుదల చేసి సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా తోట వెంకటేశం సభ్యులుగా రమేష్ రెడ్డి మల్లయ్య సాయికుమార్ శ్రీను ఎన్నుకున్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల్ల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన పనటి హిమబిందు అనారో గ్యంతో బాధపడు తుండగా 4,00,000 ఎల్ ఓ సి మంజూరు చేయించారు.పనతి హిమబిందు నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 4 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఎసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్రవాద రాక్షస చర్యలకు నిరసనగా పెద్దపల్లి బంద్



**పెద్దపల్లి, ఏప్రిల్28(నినాదం):**
పెహల్గాంలో 27మంది హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా మంగళవారం చేపట్టబోయే పెద్దపల్లి బందుకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పల్లె సదానందం మాట్లాడుతూ, ముస్లీం ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ చర్యకు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. మంగళవారం జరిగే బందులో తమ శ్రేణులు పాల్గొంటాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నాయకులు పర్శసమయ్య,మౌటమ్ నర్సింగం, మొర మనోహర్,శివంగారి సతీష్, మంథని కృష్ణ,మొలుగూరి రాజవీర్, సంతోష్, నితీష్,తివారి,బండ కరుణాకర్ పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

- తెలంగాణ ప్రజలంతా తొలి సిఎం కేసీఆర్ వైపే
- సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కుంభమేళ తరహాలో జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ సభ చరిత్ర లో నిలిచిపోతుందని సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని , నిన్న ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిరూపించిందన్నారు. రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని, ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చిన ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానీకం నిన్నటి రజతోత్సవ సభకు 5 వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, వారిని సభకు తరలించడంలో కష్టించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసి అడగాలన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజే కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో తెలంగాణ ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.. ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,గోపు ఐలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి,బోడ్డు రవీందర్ ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు,మెతుకు దేవరాజు, నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకన్న ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్ఎస్ శ్రేణుల్లో

## నూతన ఉత్సాహం నింపిన కేసీఆర్ స్పీచ్

- సభ సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్



**మంథని టౌన్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపిందని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు,వివిధ వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను సక్సెస్ చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు,గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను ,కార్యకర్తలను, అభిమానులను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన స్ఫూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు, కర్షకులు ,మేధావులు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో యువకుడి దారుణ హత్య

- అక్రమ సంబంధమే ప్రాణం తీసింది
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**పెద్దపల్లి, ఏప్రిల్ 28(నినాదం):**
అందరూ చూస్తుండగానే ఓ యువకుడిని మరో యువకుడు కత్తితో మెడపై దారుణంగా నరికి చంపిన సంఘటన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో సోమవారం చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా అప్పన్నపేటకు చెందిన పోలం కుమార్ వ,38 అను అతను సోమవారం 3 గంటల సమయంలో ఒక మహిళతో కలిసి వ్యవసాయ మార్కెట్ కు వచ్చాడు.కొంత సేపటికి, ధర్మారం మండలం దొంగతుర్తికి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ అక్కడకు చేరుకొని తన వెంట తెచ్చుకున్న కత్తితో మృతుడు కుమార్ పై దాడి చేసి మెడపై నరికాడు.తీవ్ర రక్తస్రావం కావడంతో కుమార్ అక్కడికక్కడే మరణించాడు. హతుడితో ఉన్న మహిళ సంఘటనకు చూసి స్పృహ కోల్పయింది.స్పృహ తప్పిన మహిళ నింధితుడి భార్య అని తెలిసింది.చనిపోయిన కుమార్ మృతదేహాన్ని కూడా వదులకుండా నింధితుడు తన్నుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.వాటిని చూసిన జనం భయాందోళనకు గురయ్యారు. నింధితుడు సంతోష్,హతుడు కుమార్లు ఇద్దరు సడ్డకులు,మృతుడు కుమార్ కు 12 ఏండ్ల క్రితం వివాహం జరిగింది.భార్య ముగ్గురు పిల్లలున్నారు. నింధితుడు సంతోష్ భార్యతో మృతుడికి వివాహేతర సంబంధం ఉందనే కారణం గానే హత్య జరిగినట్లు తెలుస్తుంది. సంఘ టన స్థలానికి చేరుకున్న డీ.సీ.పీ. కరుణా కర్,సీ.ఐ. ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమై ఉంటుందనే కోణంలోనే విచారణ చేపట్టినట్లు డీ.సీ.పీ. కరుణాకర్ తెలిపారు.



## ప్రజావాణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):**
ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు మండలంలోని ఓత్కులపల్లి గ్రామ రైతులు ఆస్నాద్ శివారులో గల 55 ఎకరాల భూమికి సంబంధించి విరాసత్ పట్టా అమలు చేయాల్సిందిగా దరఖాస్తు చేసినారు. కన్నెపల్లి మండలంలోని కొండగొర్ల సత్తన్న తనకు ముత్తాపూర్ శివారులో కొంత భూమి ఉందని దానికి పట్టా ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసినారు. మంచిర్యాల మండల కేంద్రంలోని నంద్యాల చంద్రమౌళి రెడ్డి మంచిర్యాల సబ్ రిజిస్ట్రేషన్, రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ వసూళ్లు, చట్ట వ్యతిరేక రిజిస్టార్ విధివిధానాలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు అందజేశారు. నర్సాపూర్ మండల కేంద్రంలోని పల్లె లావణ్య ఎం.సీ.ఏ. నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని జిల్లాలోని ఏదైనా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుని ఇప్పించవలసింది గా దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల కేంద్రంలోని సబ్బని శ్రీహిత, మందమర్రి పట్టణంలోని పాలేవార్ శ్రీకర్ లు తాము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసామని కలెక్టరేట్లోని ఏదైనా శాఖలో ఉద్యోగం ఇప్పించవలసిందిగా వేరువేరుగా దరఖాస్తు చేసుకున్నారు. మందమర్రి మండలంలోని కొత్త తిమ్మాపూర్ గ్రామస్తులు వారి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకొని అంబేద్కర్ చౌరస్తా గా నామకరణం చేసుకొనుటకు అనుమతి ఇవ్వాల్సిందిగా దరఖాస్తు సమర్పించారు. చెన్నూరు మండలంలోని బాపూరావు పేట సర్వే నెంబర్ 8 లోని రాజన్న కాలనీ లో నివాసం ఉంటున్న పేదలు తమకు కనీస సౌకర్యాలు అయిన మంచినీరు, కరెంటు ఇప్పించ వలసిందిగా అర్జీ పెట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## వైద్యుల కొరత లేకుండా చూడాలి

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
సింగరేణి ఆసుపత్రులలో వైద్యుల కొరత లేకుండా చూడాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లు వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం మెయిన్ హస్పటల్ సీఎంఓ కిరణ్ రాజ్ గారికి మెమోరాండం అందజేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 8 డిస్పెన్సరీ సందర్శనకు మొదటిసారిగా వచ్చినందున ఏఐటియుసి నాయకులు ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్స్ లో మరియు డిస్పెన్సరీలలో డాక్టర్ల కొరత ఎక్కువగా ఉందని డాక్టర్ల భర్తీని వెంటనే చేయాలని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన సీఎంఓ వచ్చే నెలలో మెడికల్ కి సంబంధించిన ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎక్స్ రే టెక్నీషియన్స్, వివిధ రకాల ఇంటర్నల్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు .... ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, మీడియా ఇన్చార్జి రాజ్ కుమార్, డిస్పెన్సరీ ఫిట్ సెక్రటరీ విజయ లక్ష్మి, నాయకులు రమణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## సీడ్ కంపెనీలు రైతులకు రూ.3 వేలు చెల్లించాలి

### -కాంగ్రెస్ యువ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు



**ఎలిగేడు(సుల్తానాబాద్), ఎప్రిల్ 28 (నినాదం న్యూస్):**
రైతుల వద్ద నుండి సీడు ధాన్యాన్ని కొనుగోలు చే స్తున్న సీడ్ కంపెనీలు మూడువేల రూపాయలు మద్దతు ధరను చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నాయ కులు దుగ్యాల సంతోష్ రావు అన్నారు. పలు గ్రా మాల్లో సీడ్ ధాన్యాన్ని పండించిన రైతులతో ఆ యన సోమవారం మాట్లాడుతూ,సన్న రకాలకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం 500 రూపాయ ల బోనస్ ను ఇస్తుందని తెలిపారు. కొన్ని సీడ్ కంపెనీలు ఇచ్చిన ధాన్యాన్ని పండించిన రైతులకు దిగుబడులు తగ్గాయని రైతులను ఆదుకునేందు కు ప్రైవేట్ సీడ్ కంపెనీలు క్వింటాలకు 3000 రూ పాయల మద్దతు ధరను చెల్లించాల్సిందే అని అ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉం టుందని ఆయన పేర్కొన్నారు ఆయన వెంట కాం గ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జూలపల్లి పిఎస్‌లో మహిళ మిస్సింగ్ కేసు నమోదు



**పెద్దపెల్లి రూరల్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
తెలుకుంట గ్రామానికి చెందిన తేలుకుంట సుమలత వ, 31 స,,లు, కులం పద్మశాలి అను ఆమెకు దాదాపు 9 సం,రాల క్రితం వివాహమైంది.ఇద్దరు పిల్లలు కలరు. భార్య భర్తల మధ్య ఏర్పడిన మనస్పర్ధాల కారణంగా తేదీ 25.4.2025 రోజున ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో తన భర్తకు,పిల్లలకు చెప్పకుండా ఎటో ఎటో వెళ్లిపోయిందని ఆమె భర్త తేలుకుంట సురేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు. జూలపల్లి:87126 58670, జూలపల్లి: 8712656515.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):**
నస్పూర్ తోళ్లవాగు సమీపంలోని ఓ బార్ సెల్లార్ లోని బాత్రూం సమీపంలో గుర్తుతెలియని మృతదేహం ఆది వారం బయటపడింది. బార్ యజమానులు చూసి ఒకసా రిగా భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మంచిర్యాల గ్రామీణం సీఐ అశోక్, నస్పూర్ ఎస్సై జితేందర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం 2, 3 రోజులు క్రితం చనిపోయి ఉంటుందని పోలీసులు భావి స్తున్నారు. మృతదేహం నుంచి కుళ్ళిన వాసన వస్తుంది. మృతదేహం ఎవరిది? హత్యనా? ఆత్మహత్యనా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంబలి కేంద్రం ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 28(నినాదం న్యూస్) :**
మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి ఏటా కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలివేంద్రం, అంబలి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా మని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ పేర్కొన్నారు. సోమవారం లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తాలో అంబలి పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తనయుడు శ్రీ కొక్కిరాల చరణ్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధం లేకుండా ప్రతి సంవత్సరం ఈ సేవ కార్యక్రమాలు ఎల్లప్పుడు చేస్తామనీ పేర్కొన్నారు.

# మే1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- 305 ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు
- సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ



**పెద్దపల్లి, ఏప్రిల్28 (నినాదం) :** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని,ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని,పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని,వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని,సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ, జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం,క్రీడలు, నీతి కథలు చెప్పడం,చదువు ప్రాముఖ్యత వివరించడం,విలువలు,మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్‌లో జరిగే సమ్మర్ క్యాంపు ను 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని,వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన
# ఎస్పీ అశోక్ కుమార్



**మల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# భూ వివాదాలు లేకుండా హక్కులు కల్పిస్తాం

- ముల్కనూరులో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు
- ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావిణ్య



**భీమదేవరపల్లి ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్ సోమవారం రోజు పర్యటించారు. ముల్కనూర్ లోని శ్రీ గార్డెన్లో నిర్వహించిన భూభారతి, ఆర్ ఓ ఆర్ 2025 చట్టంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు గట్ల నర్సింగాపూర్ గ్రామంలో 2.14 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సబ్ స్టేషన్కు కలెక్టర్ ప్రావిణ్య,తో కలిసి శంకుస్థాపన చేశారు ముల్క నూర్ అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిఆర్ఎస్ రజిత సభలో కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు విలన్ అన్న మాటలను ఉపసంహరించుకోవాలని సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం ముల్కనూర్ శ్రీ గార్డెన్లో ఏర్పాటుచేసిన భూభారతి, ఆకార్యక్రమంలో2025 చట్టంపై అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో హన్మకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ భీమదేవరపల్లి తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను చట్టం గురించి రైతులకు మండల ప్రజానీకానికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధరణిలో లేని అనేక అంశాలు తహసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించే విధంగా చట్టం ఉందని రైతులు తమ సమస్యలను దరఖాస్తు చేసుకుంటే జిల్లా స్థాయిలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు భూసంస్కరణ చట్టం తీసుకువచ్చారని తెలుపుతూ ధరణి లో లేనివిధంగా భూభారతి చట్టంలో రికార్డుల నిర్వహణ పారదర్శకత జవాబుదారితనం ఉన్నాయని, ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఇస్తారని అన్నారు. 2014 తర్వాత పహాని లేక రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. 30 ఏళ్ల క్రితం అమ్మిన వ్యక్తుల పేరు మీద పట్టా పాస్ బుక్కులు వచ్చాయని అన్నారు. అలాంటి సమస్యలు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చామని తెలిపారు ఎస్సీ కార్పొరేషన్ నుండి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాథోడ్ రమేష్,భీమదేవరపల్లి తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారి పద్మ, రెవెన్యూ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




## పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా
# ఖండిస్తూ నిరసన, కొవ్వొత్తు ర్యాలీలు




**కీసర (ప్రతినిధి, ఏప్రిల్ 28, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి ఆర్ ఎల్ నగర్, ఓయు కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, కృష్ణారెడ్డి కాలనీ, రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీతో పాటు పలు కాలనీవాసులు పహాల్గంలో హిందువుల పై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీకి పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొని భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ ముర్దాబాద్, హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ చిన్న, పెద్ద, మహిళలు, క్యాండిల్ ర్యాలీలో పాల్గొని ఆర్ ఎల్ నగర్ నుండి ఆర్టిసి వరకు రోడ్డుపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మీడియాతో మాట్లాడుతూ, సంఘీభావం, ఏకతాటిపై నిలిచిన ఈ మద్దతు మన సైనికుల పట్ల, దేశ భద్రత పట్ల మన బాధ్యతను ప్రతిబింబిస్తుదాని తెలిపి ఉగ్రవాదదాడుల్లో చనిపోయిన వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ ఎల్ నగర్ సమీపంలో ఉన్న కాలనీవాసులందరూ, తదితరులు పాల్గొన్నారు.






NINADAM CINEMA

# అమెరికాలో కన్నప్ప ప్రచారం

### మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు



మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.


## సమంత శుభం
# ట్రైలర్ విడుదల



హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.

# పెళ్లెప్పుడు.. త్వరలోనే చేసుకుంటా

### - నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు. లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను.





## రావిడపూడి.. చిరు సినిమాపై
# భారీ అంచనాలు

### చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741